


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు


శుక్రవారం 10 అక్టోబర్ 2025 - పేజీలు 8






# నకిలీ సిగరెట్లు పట్టివేత

- రూ.97 లక్షల విలువగల సిగరెట్లు లభ్యం
- దాడులు నిర్వహించిన విజిలెన్స్ అధికారులు
- అధికారుల అదుపులో లారీ డ్రైవర్



**గుంటూరు, జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాష్ట్ర డైరెక్టర్ జనరల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆదేశాల మేరేకు గుంటూరు రీజనల్ విజిలన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు నిర్వహించి. గురువారం గుంటూరులో పెద్ద ఎత్తున నకిలీ సిగరెట్లు స్వాధీనం చేసుకున్నారు, అధికారులకు అందిన సమాచారం మేరకు. గుంటూరు లో మధ్యాహ్నం 3.00 గంటలకు గుంటూరు రీజనల్ విజిలెన్సే & ఎన్ఫోర్సుమెంట్ అధికారులు, స్థానిక జిఎస్టి అధికారులు రెవెన్యుశాఖ అధికారులు కలిసి ఈ దాడులు నిర్వహించారు.అనుమతి లేని సిగిరెట్ లను అక్రమగా రవాణ చేయటం, అమ్మకాలు జరుగుతున్నట్లు అధికారులు గుర్తించారు. గుంటూరు టౌన్, బుడంపాడు రోడ్డు లో గల అన్నపూర్ణ కమర్షియల్ కాంప్లెక్స్ గోదాం నెంబర్.106 వద్ద రైడ్ చేసి, సిగిరెట్ గన్నిలును ఇనుము స్రాప్ ముసుగులో అక్రమగా రవాణా చేసి సిగిరెట్ గన్నిలు దింపుతున్న లారి డ్రైవర్ గగన్ కుమార్ ను అదుపు లోనికి తీసుకున్నారు. షాపు అద్దెకు తీసుకుని అనుమతి లేని సిగిరెట్ లను అక్రమ రవాణా చేసి అమ్ముతున్న వాటిని గుర్తించారు. నంబూరు సుబ్బారావు గుప్తా, సి.హెచ్.మురళి కృష్ణ సరుకును వీరికి సరఫరా చేసిన భువనేశ్వర్ కు చెందిన కృష్ణ లపై ఓల్డ్ గుంటూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు.సీజ్ చేసిన మిగతా 3వ పేజీలో

## 17లోగా బాణాసంచా షాపుల అనుమతులకు దరఖాస్తులు



**గుంటూరు, మేజర్ న్యూస్:** దీపావళి పండగకు బాణాసంచా విక్రయించు షాపుల అనుమతులకు ఈ నెల 7వ తేదీ లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 20వ తేదీన దీపావళి పండగ సందర్భంగా తాత్కాలిక షాపులు పెట్టుకొనుటకు అనువైన ఖాళీ ప్రదేశాలను గుర్తించాలని అధికారులను ఇప్పటికే ఆదేశించడం జరిగిందన్నారు. దుకాణాల ఏర్పాటుకు 17వ తేదీ వరకు ధరఖాస్తులు సమర్పించాలని, అనుమతులు లేకుండా బాణాసంచాలు విక్రయించరాదని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా మిగతా 3వ పేజీలో

## ఆటోనగర్ అభివృద్ధికి సహకరించండి

- గత ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన ప్రాంతం
- 30 వేల మంది కార్మికులు పని చేస్తున్నా మౌలిక వసతుల్లేవు
- సంపూర్ణ అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వండి
- సీఎం చంద్రబాబు నాయుడుకు విన్నవించిన ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

బడుగు, బలహీన వర్గాలు అత్యధికంగా ఉన్న గుంటూరు తూర్పు నియోజకవర్గ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ లెజిస్లేటివ్, వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ విన్నవించారు. గురువారం వెలగపూడిలో సీఎం చంద్రబాబు నాయుడుని ఎమ్మెల్యే నసీర్ కలిశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అన్ని విభాగాలలోనూ అభివృద్ధికి సహకరిస్తున్నందుకు సీఎం చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. గుంటూరు నగరంలోని మిగతా 3వ పేజీలో

## అనధికార లేఔట్‌లపై నేరుగా ఫిర్యాదు చేయండి : కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు మేజర్ న్యూస్:** నగరపాలక సంస్థ పరిధిలో అనధికార కట్టడాలను, లే అవుట్లను ఉపేక్షించబోమని, ఎక్కడైనా అనధికార నిర్మాణాలు జరిగితే ప్రజలు నేరుగా కమిషనర్ పర్యవేక్షణలో ఉండే 98499 08391 నంబర్ కి వాట్సప్ ద్వారా తగిన ఆధారాలతో(ఫొటోలు, వీడియోలు) ఫిర్యాదు చేయవచ్చని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గుంటూరు నగరంలో నిర్మాణాలు జిఎంసి నుండి నిర్దేశిత అనుమతులు పొందిన అనంతరమే చేపట్టాలని, అనుమతులు లేకుండా నిర్మాణం చేస్తే నిర్మాణాన్ని కూల్చివేయడంతో పాటు నిర్మాణదారులపై మిగతా 3వ పేజీలో

## చైన్ స్నాచింగ్ ముఠా అరెస్ట్

**– ఎస్సై : సిహెచ్ కిషోర్ , ఎస్సై : వలి**



**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** గురువారం నరసరావుపేట మండలం ఇస్సపాలెం గ్రామంలో చైన్ స్నాచింగ్ ఘటన చోటుచేసుకుంది బాధితురాలు వెంటనే డయల్ 100 ద్వారా సమాచారం అందించడంతో, నరసరావుపేట రూరల్ పోలీస్ ఎస్సై సిహెచ్. కిషోర్, ఎస్సై వలి తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకుని వేగంగా చర్యలు చేపట్టారు పోలీసులు సాంకేతిక ఆధారాలు, సీసీ కెమెరా ఫుటేజీ సాయంతో ముద్దాయిని గుర్తించి పట్టుకున్నారు. దొంగిలించిన బంగారు చైన్‌ను రికవరీ చేసి, చైన్ స్నాచింగ్ ముఠాను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు ఈ సందర్భంగా పోలీసు అధికారులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులను గమనించిన వెంటనే 100 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## ప్రొఫెసర్ ఆర్.శివరాం ప్రసాద్‌కు అభినందనలు



**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** పెదనందిపాడు మండలం పూసులూరు గ్రామవాసి, పి.ఏ.యస్ కళాశాల పూర్వ విద్యార్థి, ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం ఎమ్.బి.ఏ, ఇంటిగ్రేటెడ్ ఎమ్.బి.ఏ మరియు కామర్స్ డిపార్ట్మెంట్స్‌కి శాఖాదిపతిగా వ్యవహరిస్తున్న ప్రొఫెసర్ ఆర్. శివరాం ప్రసాద్ గారు ఇటీవల రెక్టార్( ప్రో వైస్ ఛాన్సలర్ )గా నియమితులైనారు. ఈ సందర్భంగా స్థానిక పి.ఏ.యస్ కళాశాల ప్రిన్సిపాల్ డా. జి వీర రాఘవయ్య, ఎన్. సి. సి ఆఫీసర్ డా. పి శ్రీనివాస్, ఆఫీస్ సభార్డినేట్ ఏ. సుజిత్ బాబు, ప్రొఫెసర్ ఆర్. శివరాం ప్రసాద్ గారిని మర్యాద పూర్వకముగా కలిసి వారిని సత్కరింఛి కళాశాల తరుపున మరియు పాలక వర్గం తరుపున శుభాకాంక్షలు తెలియ చేసినారు.

# గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం ఆరోగ్యం



**అమరావతి మేజర్ న్యూస్ :** పుట్టే బిడ్డ ఆరోగ్యంవందంగా జన్మించాలంటే పోషకాహారంతో పాటు డాక్టర్ల సూచనలు పాటించాలని గర్భిణీలకు పోషకాహారం అందించడంలో ఆర్తిమల్ల రమేష్ సహకారం మరువలేనిదని అమరావతి సామాజిక ఆరోగ్య కేంద్రం సూపర్నెంట్ డాక్టర్ వెంపటి రవికుమార్ అన్నారు. అమరావతిలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి స్కానింగ్,వివిధ రకాల వైద్య పరీక్షలను చేయించుకునేందుకు వివిధ గ్రామాల నుండి వచ్చే గర్భిణీలకు జనచైతన్య సమితి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు పెదకూరపాడుకు చెందిన ఆర్తిమల్ల రమేష్ సహకారముతో గురువారం పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈసందర్భంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ గర్భిణీలు ఆరోగ్యంగా ఉండాలంటే బలమైన పోషకాహారాన్ని తీసుకోవాలన్నారు. టిడిపి జిల్లా నాయకులు అర్తిమల్ల రమేష్ మాట్లాడుతూ పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ స్ఫూర్తితో వివిధ గ్రామాల నుండి వచ్చే గర్భిణీలకు బలమైన పౌష్టికాహారాన్ని అందించేందుకు ముందుకొచ్చానన్నారు. ఈ కార్యక్రమం లో పెదకూరపాడు నాగార్జునసాగర్ కెనాల్స్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, సామాజిక ఆరోగ్య కేంద్రం డైరెక్టర్ బొబ్బాల సౌజన్య,తెలుగు రైతు జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి పరుచూరి పూర్ణచంద్రరావు, జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు,కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు, కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. గర్భిణీలకు పెరుగన్నం,రాగి జావా,కోడి గుడ్లు,డ్రైఫ్రూట్స్ లడ్లు, సీతాఫలకాయలు,డ్రాగన్ ఫ్రూట్స్,అరటి పండ్లు, కమలా కాయలు,బెల్లంతో తయారుచేసిన కొబ్బరి ఉండలు, ఖర్జూరాలను ఈసందర్భంగా పంపిణీ చేశారు.

## ఈ - క్రాప్ బుకింగ్ తప్పనిసరి

**– ఉద్యాన అధికారినీ అంజలి భాయ్**



**మాచవరం, మేజర్ న్యూస్:** మాచవరం మండలంలోని పిల్లుట్ల ,మల్లవోలు గ్రామంలో సూపర్ చెక్ కార్యక్రమంలో మండల ఉద్యాన అధికారినీ యం. అంజలి భాయ్ పొల్గొని పంటలను పరిశీలించి ఉద్యానవన పంటలు వేసుకున్న రైతులు అందరు ఈ క్రాప్ బుకింగ్ తప్పనిసరిగా చేసుకోవాలన్నారు, పంట నమోదు చేయించుకున్న రైతులకి మాత్రమే ప్రకృతి వైపరీత్యాల వాళ్ళ నష్టం జరిగినప్పుడు ప్రభుత్వ సహాయం ,ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని ఆమె తెలిపారు. అధిక వర్షాల సమయంలో రైతులకు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి మాట్లాడుతూ అరటి మరియు బొప్పాయి తోటల్లో గాలికి చెట్లు పడిపోకుండా కర్రల్లతో ఊతం ఇవ్వాలన్నారు. అరటి, బొప్పాయి, మిరప , కూరగాయల తోటల్లో నీరు నిల్వ ఉండకుండా కాలువలు చేసుకుని నీరు ని బయటకు పంపాలన్నారు .నీరు నిల్వ వుండటం వలన వేరుకుళ్ళు తెగులు రాకుండా కాపర్ ఆక్సీ క్లోరైడ్ లేదా మాంకోజబ్ లేదా రిడొామిల్ మందు పిచికారి చేసుకోవాలన్నారు . పొలాల్లో నీరు ఎక్కువ చేరటం వలన మొక్కలు భూమి నుంచి పోషకాలు తీసుకోక పోవటం వలన ఆకులు పసుపు రంగుకి మారి మొక్కలు చనిపోయే అవకాశం వుంది అందుకోసం 19:19:19 –లీటరు నీటికి 5 గ్రాములు , ఫార్ములా–4 లీటరు నీటికి 5 గ్రాములు చొప్పున పిచికారి చేయాలన్నారు. ఈ విదంగా వర్షంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన సహాయకులు హనుమంతు నాయక్, ప్రభాకర్ రెడ్డి , రైతులు పాల్గొన్నారు.

## రక్తహీనత రాకుండా చూసుకోవాలి



**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** బాలింతలు, గర్భిణీ స్త్రీలు రక్తహీనత రాకుండా చూసుకోవాలని, అందరూ ఆరోగ్యాకరమైన ఆహారం తీసుకోవాలని పెదనందిపాడు ఐసీడీస్ సూపర్వైజర్ ఎమ్ డి జరీనా అన్నారు. గురువారం మధ్యాహ్నం పెదనందిపాడు మండల పరిధిలోని పమిడివారిపాలెం గ్రామం లో 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవం లో భాగంగా బాలింతలు, గర్భిణీ స్త్రీలు, కిషోర బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న జరీనా మాట్లాడుతూ రక్తహీనత రాకుండా ఆకుకూరలు, చిరు దాన్యాలు ఎక్కువగా తీసుకోవాలని, అవి తీసుకుంటే కలిగే ప్రయోజనాలు గురుంచి వారికి వివరించారు. అందరూ ఆరోగ్యంగా ఉంటే కలిగే ఉపయోగాలు గురించి వారికి వివరించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, గర్భిణీ స్త్రీ లు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపు ప్రజల ఆర్థిక స్థితిని పెంచుతుంది

**– ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్**




**తెనాలి, మేజర్ న్యూస్ :**

జీఎస్టీ తగ్గింపు ప్రజల ఆర్ధిక స్థితిగతులు మెరుగవ్వడానికి ఎంతగానో దోహదపడుతుందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక తెనాలి రామకృష్ణకవి కళాక్షేత్రంలో గురువారం నియోజకవర్గ తెదేపా వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో వివిధ వ్యాపార సంస్థల ప్రతినిధులకు జీఎస్టి తగ్గింపు పై అవగాహన సదస్సు నిర్వహించారు. వాణిజ్య పన్నుల శాఖ గుంటూరు జాయింట్ కమిషనర్ బి గీత మాధురి, వాణిజ్య పన్నుల శాఖ గుంటూరు డిప్యూటీ కమిషనర్ పి శ్రీనివాసరావు, వాణిజ్య పన్నుల శాఖ గుంటూరు సహాయ కమిషనర్ జి మురళీకృష్ణ, వాణిజ్య పనుల శాఖ తెనాలి ఏరియా కమిషనర్ ఎం సి ముత్యాలరావులు సదస్సులో ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. తొలుత అతిధులు మాట్లాడుతూ జీఎస్టి 2.0 విధానంపై అవగాహన కల్పించారు. వస్తువుల అమ్మకం దారులు అనుసరించాల్సిన జీఎస్టీ వివరాలను వెల్లడించారు.

ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు వలన ప్రజల ఆర్థిక స్థితి మెరుగు పడుతుందన్నారు. వివిధ వస్తువులపై ముఖ్యంగా నిత్యవసరాలపై జీఎస్టి తగ్గింపు గొప్ప వరం అన్నారు. తగ్గించిన జీఎస్టిని వ్యాపారులు ప్రజలకు తెలియజేశాల్సిన అవసరత ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రం లోని బిజెపి ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతుందన్నారు. సదస్సుకు తెదేపా నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు కొప్పురావురి హరి కిషోర్ పర్యవేక్షించగా కార్యక్రమంలో వ్యాపారవేత్త, మున్సిపల్ మాజీ చైర్మన్ పెండేలా వెంకట్రావు, బిజెపి గుంటూరు జిల్లా అధికార ప్రతినిధి టి అనంతచార్యులు, తెదేపా పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ కుద్దూస్, తెదేపా నాయకులు నన్నపనేని సుధాకర్, షేక్ జిలాని ఖాన్, ఫజల్ ఖాన్, వాణిజ్య విభాగం అధికార సిబ్బంది, కొందరు ప్రజాప్రతినిధులు, తెదేపా నాయకులు, వ్యాపార సంస్థలకు చెందిన పలు అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలుగింటి ఆడపడుచుల పండుగ అట్లతద్దె



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** పెదకూరపాడు మండలంలోని వివిధ గ్రామాలలో తెలుగింటి ఆడపడుచుల పండుగ అట్లతద్ది గురువారం ఘనంగా జరుపుకున్నారు. పుట్టింటి వారు తమ ఆడపిల్లలకు వివాహమైన తరువాత ఆచరించే తొలినోముగ చెప్పుకుంటారు. ఐదుగురు ముత్తైదువలు,ఒక పోతురాజు కలిపి అట్లతద్ది నోము నిర్వహిస్తారు. పురోహితుడు నోము పూజ చేయించి, కథ వివరిస్తారు. తరువాత చంద్రుడిని చూసి అట్లు,అరిసెలు కలిపి ముత్తైదువులకు ఇచ్చుకుంటినమ్మ వాయినం,పుచ్చుకుంటినమ్మ వాయినం అంటూ అందజేస్తారు. నోమునోచే కుమార్తెను మేనమామలు ఉయ్యాల ఊపుతారు. గ్రామాల్లో సామూహికంగా మహిళలు అందరూ ఒకచోట ఉయ్యాల ఊగడం సందడిగా ఉంటుంది. రెండవరోజు కూడా ఉదయం సద్ది ఉయ్యాల ఊగుతారు.

## జగన్ దళిత ద్రోహి..!

**– మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి ఫైర్.!!**



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** నర్సీపట్నం పర్యటనలో జగన్‌పై దళిత సంఘాలు “గోబ్యాక్ జగన్” నినాదాలతో మానవ హారం నిర్వహించడం పై మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి సోషల్ మీడియా వేదికగా తీవ్రంగా స్పందించారు. జగన్ దళితులపై చేసిన అన్యాయాలను ప్రజలు మరచిపోలేదని ఆయన ఎద్దేవా చేశారు. “మాస్క్ అడిగినందుకు డా. సుధాకర్‌ను మానసికంగా, శారీరకంగా హింసించి, మాజీ సీఎం జగన్ చంపించారని, ప్రభుత్వ డాక్టర్లను వేధించి, ఇద్దరు ప్రాణాలు తీయించారని, మరో డాక్టర్‌ను మానసికంగా క్షోభ పెట్టారని. పునాదులే లేని మెడికల్ కాలేజీల పేరుతో డ్రామాలు ఆడే ముందు, ఈ డాక్టర్ల కుటుంబాలకు, దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలని అన్నారు. అదేవిధంగా ములకల చెరువు నకిలీ మద్యం కేసులో వైసీపీ పెద్దలతో నిందితులు దిగిన ఫోటోలు బయటపడటం జగన్ పాలనలో ఉన్న అవినీతి, అగ్రశ్రేణి అన్యాయాలను స్పష్టంగా చూపిస్తున్నాయని ఆయన అన్నారు. గత పాలనలో ఐదేళ్లు ఈ దందా సాగుతున్నా, ప్రభుత్వం మౌనంగా వ్యవహరించి ప్రజలకు ద్రోహం చేశారని విమర్శించారు. అలాగే, చిత్తూరు జిల్లాలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టించి దాన్ని టీడీపీ కార్యకర్తలపై తోసి రాజకీయ లాభం పొందాలని చూసిన జగన్ ఇప్పుడు దళితుల మద్దతు కోసమే నటన చేస్తున్నాడని జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఎద్దేవా చేశారు. జగన్ దళితులను కుల అహంకారంతో అవమానించాడు. అతని హయాంలో దళితులపై దాడులు, అణచివేతలు, అవమానాలు సాధారణం అయ్యాయన్నారు. ఇప్పుడు దళిత సమాజం జగన్ నీచ రాజకీయాన్ని గమనిస్తోంది” అని జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు.

## 400 కోట్ల స్కామ్.. జిల్లాలో ఐటీ రైడ్స్





**గుంటూరు మేజర్ న్యూస్ :** ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఐటీ దాడులు హాట్ టాపిక్ గా మారాయి. గత కొన్నేళ్లుగా నకిలీ కందిపప్పు, పెసరపప్పు తయారీ చేస్తున్న పలు పప్పు మిల్లుల్లో ఐటీ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. రూ. 400 కోట్ల స్కామ్ జరిగినట్లు గుర్తించిన ఐటీ అధికారులు 30 బృందాలు గుంటూరు, తెనాలి, వినుకొండ, విజయవాడ, కర్నూలు, విశాఖపట్నం, ప్రాంతాల్లోని దాల్ మిల్లులు, ఏజెంట్ల ఇళ్లు, కార్యాలయాలపై సోదాలు చేపట్టారు.

# పక్షవాత అవగాహన నెలగా అక్టోబర్

## ఈ నెల 29న ప్రపంచ పక్షవాత దినోత్సవం

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 29న ప్రపంచ పక్షవాత దినోత్సవం సందర్భంగా, ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ వారు అక్టోబర్ నెలను పక్షవాత అవగాహన మాసంగా జరుపు తున్నట్లుగా ప్రకటించింది. ఈ సంవత్సరం ఐ ఎస్ ఏ నినాదం ౧ "బ్రెయిన్ స్ట్రోక్ – టైమ్ టు యాక్ట్" పై ఈ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తారు. కార్యక్రమాలలో భాగంగా, పక్షవాతం పై ముఖ్యమైన సమాచారం కలిగిన పోస్టర్ ను గురువారం లలితా హాస్పిటల్ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ పోస్టర్ను జాయింట్ కలెక్టర్ శ్రీవాత్సవ్, జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డాక్టర్ కె. విజయలక్ష్మి, డాక్టర్ ఎన్.టి.ఆర్. వైద్య సేవ గుంటూరు జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ జయప్రకాశ్ , ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ పి. విజయ, లలితా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి. వి. రాఘవ శర్మ ఇతర ప్రభుత్వ వైద్య జీఎస్టీ అధికారుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ




పోస్టర్లో పక్షవాతం అంటే ఏమిటి, బీఫ్ట్ ద్వారా పక్షవాత లక్షణాలను గుర్తించే విధానం, గోల్డెన్ అవర్ (4 గంటల 30 నిమిషాలు) ప్రాధాన్యత, అలాగే పక్షవాత చికిత్సకు అందుబాటులో ఉన్న ఆధునిక చికిత్సలు గురించి వివరించబడింది. ఐ ఎస్ ఏ అధ్యక్షురాలు డాక్టర్ పి. విజయ మాట్లాడుతూ, ఈ పోస్టర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు,, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు జిల్లా ఆసుపత్రి, ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలలో ప్రదర్శించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమం ఉద్దేశం ప్రజల్లో పక్షవాత లక్షణాలపై అవగాహన పెంచి, తొందరగా గుర్తించి సమయానికి చికిత్స పొందడం ద్వారా అంగవైకల్యం, మరణాలను తగ్గించవచ్చున్నారు. పక్షవాత నిర్ధారణకు అవసరమైన సిటీ స్కాన్ పరీక్షలు ఐవి థ్రాంబోలైసిస్ కోసం అవసరమైన క్లాట్ బస్టింగ్ ఔషధాలు ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఉచితంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కానీ ప్రధాన అడ్డంకి పక్షవాత లక్షణాలను ఆలస్యంగా గుర్తించడం, స్ట్రోక్ రెడీ ఆసుపత్రికి సమయానికి చేరుకోకపోవడమేనని అన్నారు. కార్యక్రమంలో పలువురు డాక్టర్లు పాల్గొని ప్రసంగించారు.

# వైద్యశాలల్లో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ అవగాహన సదస్సులు





**గుంటూరు, మేజర్ న్యూస్:** జీఎస్టీ 2.0 సంస్కరణలో ప్రాణ రక్షణ మందులు, డయాగ్నస్టిక్ కిట్లు పై తగ్గిన ధరలపై ప్రజలకు అవగాహన కోసం గురువారం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాలలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ సదస్సులు విస్తృత స్థాయిలో నిర్వహించారు. పట్టణ, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, సీహెచ్సీలు, జిల్లా ఆసుపత్రులు, ప్రైవేటు ఆసుపత్రులలో వైద్యారోగ్య, రాష్ట్ర పన్నులు, మున్సిపల్, రెవెన్యూ, పంచాయితీ శాఖల అధ్వర్యంలో అవగాహన సదస్సులు జరిగాయి. మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో రత్నచెరువు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద జరిగిన సదస్సులో శాసనమండలి చీఫ్ విప్ అనురాధ, గుంటూరు లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో జరిగిన సదస్సులో జిల్లా సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, తెనాలిలో జరిగిన సదస్సులో శాసన మండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. ప్రాణరక్షక మందులు (ప్లాస్మా, ప్లేట్లెట్స్, హోల్ బ్లడ్, పోలియో, హెపటైటిస్, ఇన్ఫ్లుయెంజా వ్యాక్సిన్లు, డోపామైన్, పెన్సిల్లామైన్, బి సి సి వ్యాక్సిన్, ట్రాస్టుజుమాబ్ డెరుక్స్ టెకాన్, ఒసిమెర్టినిబ్, దుర్వలుమాబ్, నాప్కిన్స్, టాంపూన్లు),కీలకమైన మందులు (సి ఐ ఎంఇన్హిబిటర్, ఫ్యాక్టర్ విఎల్ ఎల్ ఎ, ఆంకో–BCG, వ్యక్తిగత ఉపయోగం కోసం దిగుమతి చేసుకున్న అరుదైన వ్యాధుల మందులు), డయాగ్నస్టిక్ కిట్లు (కోవిడ్–19, హెచ్ ఐ వి, మలేరియా, గర్భధారణ పరీక్షా కిట్లు) పై గతంలో ఉన్న 12శాతం జీఎస్టీని పూర్తిగా తొలగించి ప్రజలకు ప్రయోజనం కల్పించారని అవగాహన సదస్సుల్లో వివరించారు. ఆచార్యనాగర్జున విశ్వవిద్యాలయంలోను జీఎస్టీ 2.0 సంస్కరణలో తగ్గిన పన్నుల శాతం పై విధ్యార్థులకు అవగాహన కల్పించి, కరపత్రాలను పంపిణీ చేశారు.

# త్వరలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు పెండింగ్ రాయితీల చెల్లింపు

- రేపటి కేబినెట్ కు క్వాంటమ్ కంప్యూటింగ్ పాలసీ
- ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖపై మంత్రి నారా లోకేష్ సమీక్ష



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఉండవల్లిః ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు త్వరలోనే పెండింగ్ రాయితీలు చెల్లించేందుకు అవసరసమైన చర్యలు చేపట్టాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖపై మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. స్టార్టప్ ల వృద్ధిలో దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాట్సాప్ గవర్నెన్స్ ను మరింత సమర్థంగా తీర్చిదిద్దాలి. మరో రెండు నెలల్లో వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా వెయ్యి సేవలను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. క్వాంటమ్ కంప్యూటింగ్ పాలసీపైనా సమావేశంలో చర్చించారు. రేపటి కేబినెట్ సమావేశంలో క్వాంటమ్ కంప్యూటింగ్ పాలసీని ప్రవేశపెట్టనున్నారు. ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్, ఇన్నోవేషన్ సొసైటీ, స్పేస్ అప్లికేషన్స్ సెంటర్ పైనా సమావేశంలో చర్చించారు.

**పెట్టుబడుల ఆకర్షణకు ఆయా పరిశ్రమలతో నిత్యం సంప్రదింపులు**

రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు ఆయా పరిశ్రమలతో నిత్యం సంప్రదింపులు జరపాలని ఈడీబీ సమావేశంలో మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు వచ్చిన పెట్టుబడులు, ఆయా పెట్టుబడుల ప్రస్థుత స్థితిపై సమావేశంలో చర్చించారు. రాష్ట్రంలో గూగుల్, సత్వా, టీసీఎస్, ఏఎన్ఎస్ ఆర్ వంటి కంపెనీలు త్వరితగతిన తమ కార్యకలాపాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. క్లస్టర్ వారీగా పరిశ్రమల స్థాపనపై అధికారులు దృష్టి సారించాలన్నారు. వచ్చే ఐదేళ్లలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే లక్ష్యం. ఇందుకు టాప్–100 డెవలపర్స్, ఐటీ కంపెనీలతో సంప్రదింపులు జరపాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ డిపార్ట్ మెంట్ సెక్రటరీ కాటంనేని భాస్కర్, స్పెషల్ సెక్రటరీ బి.సుందర్, ఏపీటీఎస్ ఎండీ సూర్యతేజ, ఎస్.పి మల్లికా గార్గ్, ఏపీఎస్ఎఫ్ఎల్ ఎండీ గీతాంజలి శర్మ, ఆర్టీఐహెచ్ సీఈవో పి.ధాత్రి రెడ్డి, ఆర్టీజీఎస్ అడిషనల్ సీఈవో సౌర్యమాన్ పటేల్, ఈడీబీ సీఈవో శశికాంత్ వర్మ, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిషోర్, జీఎం విజయ్ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ సిగరెట్లు పట్టివేత

(మొదటి పేజీ తరువాయి)

సిగిరెట్ గన్ని లు, లారి వివరాలను వెల్లడించారు. మొత్తం. సుమారు రూ. 97 లక్షల విలువగల సిగరెట్లు ఉంటాయని అధికారులు లెక్క కట్టారు. ఈ సిగరెట్లలో వివిధ రకాల ఒరిజినల్ బ్రాండ్లను పోలిన నకిలీ సిగరెట్లు ఉన్నాయని వెల్లడించారు. ఈ దాడిలో విజిలెన్స్ విభాగంలో పనిచేస్తున్న ఎస్పై కె చంద్రశేఖర్. అసిస్టెంట్ కమిషనర్ కే శ్రీధర్, ఎఫ్ ఆర్ ఓ ఎస్ కే సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## 17లోగా బాణాసంచా షాపుల అనుమతులకు దరఖాస్తులు

(మొదటి పేజీ తరువాయి)



విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

**మార్గదర్శకాలు పాటించాలి**

దీపావళి పండుగ సందర్భ ంగా విక్రయదారులు, ప్రజలు జాగ్రత్తలు పాటించా లని జిల్లా కలెక్టర్ కోరారు. భారత ప్రభుత్వ సంస్థ చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఎక్స్ ప్లోజివ్స్, పెట్రోలియం అండ్ ఎక్స్ ప్లోజివ్స్ పేఫ్టీ ఆర్గనైజేషన్ (నాగ్పూర్) దీపావళి పండుగ సందర్భముగా బాణాసంచా కాల్పు విషయమై ఈ క్రింది మార్గదర్శకాలను నిర్దేశించడం జరిగిందని, వాటిని పాటించాలని విజ్ఞప్తి చేశారు.

**చేయదగినవి**

1. లైసెన్స్ ఉన్న విశ్వసనీయ అమ్మకందారుల నుండి బాణసంచా కొనుగోలు చేయాలి
2. బాణసంచా వినియోగాన్ని ఎల్లప్పుడూ పెద్దలు పర్యవేక్షించాలి
3. బాణసంచాపై ముద్రించవబడిన భద్రతా జాగ్రత్తలు ఖచ్చితంగా పాటించాలి
4. బాణసంచా కాల్చడానికి కొవ్వొత్తి లేదా అగర్బత్తిని వాడవలెను
5. ప్రారంభ మంటలను ఆర్పడానికి ఎల్లప్పుడూ ఒక బకెట్ నీటిని అందుబాటులో ఉంచండి
6. ఏరియల్ బాణసంచాను సురక్షిత ల్యాండింగ్ జోన్లో ఉపయోగించాలి
7. బాణసంచాను నీటిలో నానబెట్టి వాటిని సరిగ్గా పారవేయండి

**చేయకూడనివి**

1.రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల మధ్య శబ్దాలను వెదజల్లే బాణాసంచా పేల్చవద్దు

2. బాణాసంచాను చేతిలో పట్టుకొని కాల్చవద్దు. వాటిని క్రింద పెట్టి, ఆపై వాటిని మండించి, దూరంగా నడవండి

3. బాణసంచా కాల్చడానికి ఏదైనా కంటైనర్లో పెట్టవద్దు

4. ఏదైనా పనిచేయని బాణాసంచాను విడిచిపెట్టవలెను

5.బహిరంగ ప్రదేశంలోకి వెళ్ళే పథంలో అంతరాయం కలిగించే కట్టడముల ప్రవేశం, కిటికీలు దగ్గర ఎప్పుడూ ఏరియల్ (ఓవర్ హెడ్ అడ్డంకులు చెట్లు, ఆకులు, తీగ మొదలైనవి) బాణసంచా కాల్చవద్దు. భవనం/ఇండ్లు, కిటికీల వద్ద ఇతర బాణసంచా కాల్చకండి. ఓపెన్ గ్యారేజ్ డోర్/ విండో ఏరియల్ బాణసంచాను లోపలకు ఎగరడానికి అవకాశం ఇస్తుంది

6.ఇంటి లోపల ఎప్పుడూ బాణసంచా ఉపయోగించవద్దు

7. బహిరంగ మార్గంలో కాకుండా ఆరుబయట బాణాసంచా ఉపయోగించండి

8. ఎప్పుడూ బాణసంచాతో ప్రయోగాలు చేయవద్దు లేదా స్వంతంగా బాణసంచా తయారు చేయవద్దు

9. వెలగని బాణసంచాని మళ్లీ వెలిగించవద్దు (15 నుండి 20 నిమిషాలు వేచి ఉండి), ఆపై దానిని ఒక బకెట్ నీటిలో నానబెట్టండి

10. నకిలీ బాణాసంచా ఉపయోగించవద్దు

11. పిల్లలను ఒంటరిగా బాణసంచా కాల్చడానికి అనుమతించవద్దు

ప్రజలు, విక్రయదారులు సురక్షిత చర్యలు తీసుకుని దీపావళిని ఆనందంతో, సంతోషంతో జరుపుకోవాలని కోరారు. ఎటువంటి ప్రమాద పరిస్థితులకు తావివ్వరాదని సూచించారు.

## అనధికార లేఔట్‌లపై నేరుగా ఫిర్యాదు చేయండి : కమిషనర్ పులి శ్రీనివాసులు

(మొదటి పేజీ తరువాయి)

చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే భాధ్యులైన సిబ్బంది, అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అనధికార నిర్మాణాలు, లే అవుట్లపై ఫిర్యాదులు స్వీకరణకు ప్రత్యేకంగా కమిషనర్ చాంబర్లోని 98499 08391 నంబర్ ని కేటాయించామన్నారు. సదరు ఫిర్యాదులను నేరుగా తామే పరిశీలించి, తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నగర ప్రజలందరూ నిర్మాణ, లే అవుట్ల అనుమతుల కోసం దరఖాస్తు చేస్తే నిర్దేశిత గడువులోపు మంజూరుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఆటోనగర్ అభివృద్ధికి సహకరించండి

(మొదటి పేజీ తరువాయి)

ఆటో నగర్ ప్రాంతం గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైందని తెలిపారు. ఈ ప్రాంతంలో ప్రతి రోజూ సుమారు 30 వేల మంది కార్మికులు పని చేస్తుంటారని,, వందల సంఖ్యలో వ్యాపారులు ఉన్నారని వివరించారు. కనీస మౌలిక వస్తువులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు ఈ నేపథ్యంలో ఆటోనగర్ ప్రాంత రూపురేఖలు మార్చేందుకు సహకారం అందించాలని విన్నవించారు. వీటితోపాటు నియోజకవర్గంలో వెనుకబడిన కాలనీలు చాలా ఉన్నాయని, ఇప్పటికే కొన్ని ప్రాంతాలలో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. నగర సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించామని వివరించారు.

# అంబేద్కర్ ఆశయాల సాధన ఒక్క చంద్రబాబుతోనే సాధ్యం

## – ఏపీ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఏపీ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్ ఆయన ప్రభుత్వంలో దళితులైన డాక్టర్ సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం, దుగ్గిరాల కరుణాకర్, ఎంతో మంది దళిత మహిళలపై అత్యాచారాలు జరిగినట్లు మనము గతంలో స్పష్టంగా చూడవచ్చు దళితులు అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు,లోకేష్, టిడిపితోనే సాధ్యం అని, అంబేద్కర్ రాజ్యాంగాన్ని తూచా తప్పకుండా పాటించే భారతదేశంలో ఏకైక నాయకులు నారా చంద్రబాబు నాయుడు మాత్రమే అన్నారు. దళితులందరూ రాష్ట్రంలో వైసిపి పార్టీ చేసే దుర్మార్గాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా దళితులు జగన్ రెడ్డి, వైసీపీ పార్టీతో దూరంగా ఉండాలని మరియు జాగ్రత్తగా కూడా ఉండాలని విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా టిడిపి ఎస్సీ సెల్ నాయకులు జిల్లా ఎస్సీ ఉపాధ్యక్షులు జి.పి.కుమార్, అధికార ప్రతినిధి బాలు, నియోజకవర్గ ఎస్సీ నాయకులు గిద్దల వెంకటేశ్వర్లు, పట్టణ ఎస్సీల అధ్యక్షులు కె.సునీల్ ,జిల్లా కార్యదర్శి జొన్న లగడ్డ శ్యాము, కోటేశ్వరరావు, సాతులూరి యాకోబు,పాల్గొన్నారు.

# ఆర్.వి.ఆర్ లో " జిఎస్టి 2.0 సేవింగ్స్ సెలబ్రేషన్స్"



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** భారతదేశ పన్నుల చరిత్రలో "జీ ఎస్ టీ 2.0" ఒక గొప్ప మైలురాయిగా నిలుస్తుందని, జిఎస్టి వంటి పన్ను సంస్కరణలు దేశ ఆర్థిక స్థిరత్వానికి మూలస్థంభమని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా.జగదీష్ కె. మద్దినేని ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. స్థానిక చౌడవరంలోని ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జిఎస్టి 2.0 పన్ను సంస్కరణలపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో బిజినెస్ మేనేజిమెంట్ విభాగం అద్వర్యంలో "జీఎస్టీ 2.0 ప్రయోజనాలు మరియు దాని ప్రభావం" అనే అంశంపై ఎలోక్యూషన్ (వక్తృత్వ) పోటీలను నిర్వహించారు. పోటీల్లో విద్యార్థులు "జీఎస్టీ 2.0" విధానం ద్వారా వచ్చిన సాంకేతిక మార్పులు, డిజిటల్ ట్రాన్స్‌పరెన్సీ, వ్యాపార సౌలభ్యం వంటి అంశాలపై అద్భుతంగా తమ సందేశం అందించారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల్లో షైక్ ఆర్షియా ప్రథమ స్థానం, ఎల్. కార్తికేయ ద్వితీయ స్థానం, యెన్. సహస్ర తృతీయ స్థానం సాధించారు. విజేతలకు మెమెంటోలు మరియు ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ, GST 2.0లో ప్రవేశపెట్టిన నూతన పన్ను సంస్కరణలు పేద మరియు మధ్య తరగతి ప్రజలకు లబ్ధి చేకూరుస్తాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ అండ్ ఆర్ & డి డైరెక్టర్ డా.కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ & అడ్మినిస్ట్రేషన్ డా.ఎన్.వి.శ్రీనివాస రావు, డా.సి.హెచ్. బాల నాగేశ్వరరావు, డా.టి.శ్రీకృష్ణ, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆరోగ్యకరమైన జీవితం కోసమే మందులపై జీఎస్టీ తగ్గింపు

### – మంత్రి నారా లోకేష్ కృషి ఫలించింది
### – ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ



**మంగళగిరి, మేజర్ న్యూస్ :**
పేద ప్రజల ఆరోగ్యకరమైన జీవితం కోసమే ప్రాణాంతకరమైన మందులపై భారీగా జీఎస్టీ తగ్గించడం జరిగిందని, తక్కువ ఖర్చుతో పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్న మంత్రి నారా లోకేష్ కృషి ఫలించిందని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. నగరంలోని కొప్పురావు కాలనీ యూపీహెచ్ సీ, రత్నాల చెరువులోని భావన ఋషి ఆలయం వద్ద మంగళగిరి – తాడేపల్లి నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ... సామాన్యులకు వైద్యం అందుబాటులో ఉండాలన్న ఉద్దేశ్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మెరుగైన వైద్య పరీక్షలు, ప్రాణాంతకరమైన మందులపై భారీగా జిఎస్టిని తగ్గించడం జరిగిందన్నారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్న ఉద్దేశంతో ఖరీదైన వైద్య పరీక్షలపై గతంలో 12 శాతం ఉన్న జీఎస్టీని ఐదు శాతం గాను, ప్రాణాంతకరమైన మందులపై 12 శాతంగా ఉన్న జీఎస్టీని జీరో శాతం చేయటంతో పాటు ఆక్సిజన్ పై 18 శాతం ఉన్న జీఎస్టీని ఐదు శాతంగా అమలు చేశారని అన్నారు. కంటి పరీక్షలు, అద్దాలు, పరికరాలపై గణనీయంగా జీఎస్టీ తగ్గిందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మి మాట్లాడుతూ నిత్యజీవితంలో కుటుంబంలో ఉన్న ప్రతి ఒక్కరికి వైద్యం ఎంతో అవసర మన్నారు.



తక్కువ ఖర్చుతో ప్రతి ఒక్కరికి వైద్యం అందించాలన్న ఉద్దేశంతో వైద్య పరీక్షలు, మందులపై కూటమి ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం జరిగిందన్నారు. వాహనాలు నిత్యవసర సరుకులపై భారీగా తగ్గిన జిఎస్టి తో ప్రతి కుటుంబం పొదుపు చేసుకునేలా అవకాశం కల్పించిన కూటమి ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ అభినందించాలని అన్నారు. టిడిపి పట్టణ అధ్యక్షులు పడ వల మహేష్ మాట్లాడుతూ... సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమం ద్వారా నిత్యవసర సరుకులు, వైద్య పరీక్షలు, రోజువారి మందులు, వాహనాలపై ఎంత జీఎస్టీ తగ్గిందో సామాన్య ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉం దన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ అలీం బాషా, అడిషనల్ కమిషనర్ శకుంతల, జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ పద్మనాభం, టిడిపి నాయకులు షేక్ రియాజ్, యూపీహెచ్సీ డాక్టర్లు, వైద్య సిబ్బంది, మున్సిపల్ అధికారులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# వివిఐటిలో అమేయా 2025 సాంకేతిక సదస్సు




**పెదకాకాని మేజర్ న్యూస్ :** వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్శిటి మెకానికల్ ఇంజనీరింగ్ మరియు ఐఈఐ విద్యార్థి విభాగము ఆధ్వర్యంలో అక్టోబర్ 09,10 తారీఖులలో రెండురోజులపాటు నిర్వహించనున్న జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు అమేయా –2కే25 సాంకేతిక వేడుకలను ఏపి జెన్కో సూపరిడెంటింగ్ ఇంజనీర్ కె.బాలకృష్ణ ప్రారంభించారు. రెండురోజులపాటు జరగనున్న ఈ సదస్సులో జిగ్ టెక్ పేపర్ అండ్ పోస్టర్ ప్రజెంటేషన్, ఆర్.సీ కార్నేబీ, పిక్టో, క్రిక్ క్విజ్ వంటి సాంకేతిక పోటీలు నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు వివిధ సాంకేతిక కళాశాలల నుండి 1800 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె. బాలకృష్ణ మాట్లడుతూ సాంకేతిక సదస్సులలో పాల్గొనడం ద్వారా పోటీతత్వం, అధునాతన సాంకేతిక విధానాలు అలవరుతాయని అన్నారు. విద్యార్థులకు సాంకేతిక మార్పులను గమనిస్తూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిఐటియూ రిజిస్ట్రార్ డా. వై. మల్లికార్జునరెడ్డి, డైరెక్టర్ డా. రావెల నవీన్. మెకానికల్ విభాగాధిపతి డా. టి.శ్రీనివాసరావు సంధానకర్త వి.కిరణ్ కుమార్, సేమ్ విద్యార్థి విభాగం సభ్యులు ఎమ్.పవన్ సాయి, సిహెచ్ విష్ణు,విద్యార్థులు పాల్గొన్నారు.

# రేవేంద్ర పాడు గ్రామంలో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై అవగాహన





**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని రేవేంద్రపాడు గ్రామంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు .సభలో తగ్గించిన జిఎస్టిపై కరపత్రాలను అధికారులు ప్రజా ప్రతినిధులు ఆవిష్కరించారు. సభకు ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న నియోజకవర్గ ప్రత్యేక అధికారి జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ జిఎస్టి తగ్గింపు వల్ల ప్రజలకు చేకూరే లబ్ధిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు . పేదలకు మరింతగా వైద్య సేవలు. తీసుకురావాల. నే ఉద్దేశంతో ప్రభుత్వం వైద్య సేవలకు సంబంధించిన వాటిపై జిఎస్టి తగ్గించడం జరిగిందన్నారు . ఆరోగ్యం, జీవిత బీమా, మందులు ,ఎలక్ట్రానిక్స్ ,గృహోపకరణాలపై జిఎస్టి తగ్గిందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పి ..మేరెమ్మ ,డిప్యూటీ ఎంపీడీవో కేజే నెహ్రూ, ఏపీఎం సురేష్ కుమార్ ,హౌసింగ్ ఏఈ సుబ్బారావు, మాజీ సర్పంచ్ వాసిరెడ్డి శ్రీనివాసరావు ,కార్యదర్శి కే. శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కే.వాసు బాబు ఇజ్జ గాని శంకర్, శివ నాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది , ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి హుండీ ఆదాయం రూ.50.17 లక్షలు



**దుర్గి మేజర్ న్యూస్ :** దుర్గి మండలంలోని శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో గత 82 రోజులుగా భక్తులు సమర్పించిన హుండీ ముడుపుల ను గురువారం లెక్కించారు. ఈ సందర్భంగా మొత్తం రూ. 50,17,019/- ఆదాయం వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి మరియు అసిస్టెంట్ కమిషనర్ కె.ఆది శేష నాయుడు తెలిపారు. హుండీ లెక్కింపును దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షణ అధికారిగా ఉన్న టి. సుభద్ర జగన్నాథ స్వామి గ్రూపు దేవస్థానముల సహాయ కమిషనర్ & కార్యనిర్వాహణాధికారి పర్యవేక్షించారు. లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, స్థానిక భక్తులు సక్రమంగా పాల్గొని సేవలు అందించారు. భక్తుల సమర్పణతో ఆలయ ఆదాయం గణనీయంగా పెరిగినట్లు అధికారులు తెలిపారు.

# పత్తి కొనుగోలుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** పత్తి కొనుగోలుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్నారు. వివిధ అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గురువారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నవంబరు ఒకటవ తేదీ నుండి పత్తి దిగుబడులు రానున్నాయని, ఎటువంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఖరీఫ్ ధాన్యం సేకరణకు ఇ – పంటలో నమోదు తప్పనిసరి అన్నారు. రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి జ్యోతి బసు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి బి.వి.రంగా రావు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యు. చెన్నయ్య, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి. విజయ లక్ష్మి, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ కె.తులసి తదితరులు పాల్గొన్నారు.



# మద్యం మత్తులో వ్యక్తి ప్రాణాలు తీసిన ఆటో డ్రైవర్ అరెస్ట్



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మద్యం మత్తులో ఆటోను నడిపి రోడ్డు పక్కనే స్నేహితుడితో మాట్లాడుతున్న వ్యక్తి ప్రాణాలను తీసిన ఆటో డ్రైవర్ ను మంగళగిరి రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. గురువారం మంగళగిరి రూరల్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ కేసు వివరాలను వెల్లడించారు. మంగళగిరి–తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం కు చెందిన పున్నా శంకర్రావు (55) ఈనెల ఏడవ తేదీ రాత్రి తొమ్మిది గంటల సమయంలో కూరల కోసం క్రాస్ పాయింట్ వద్దకు చేరుకున్నాడు. అదే సమయంలో మంగళగిరి వైపు నుంచి యర్రబాలెం కు చెందిన గమల్లపల్లి రాంబాబు అనే ఆటో డ్రైవర్ మద్యం మత్తులో తన టాటా మ్యాజిక్ ఆటో నడుపుతూ పున్నా శంకరరావు ను ఢీ కొట్టాడు. ఈ ఘటనలో శంకరరావు కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందగా శంకరరావు స్నేహితుడు రాఘవ సాయికుమార్ కు గాయాలయ్యాయి. కాగా అంతక ముందు ఆటో డ్రైవర్ మద్యంలో మంగళగిరి పట్టణ పరిధిలో పెదకాకానికి చెందిన గుండా శ్రీరామమూర్తి అనే వ్యక్తిని కూడా ఢీకొట్టినట్లు రూరల్ ఎస్ఐ వెంకట్ తెలిపారు. తాగి వాహనాలు నడపడం వలన అనేక ప్రమాదాలు జరుగుతాయని, మనం ప్రమాదంలో పడడంతో పాటు ఇతరుల సైతం ప్రమాదంలో పడే అవకాశాలు ఉన్నాయని ఎస్ఐ వెంకట్ తెలిపారు. ఎవరైనా తాగి వాహనాలు నడిపితే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# చోరీలకు పాల్పడిన దంపతులు అరెస్ట్

**– జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్**





**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్ :** తాళాలు వేసి ఉన్న ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న దంపతులను కొల్లిపర పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ వివరాలను గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ గురువారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. గుంటూరు జిల్లా కొల్లిపర మండలంలో వరుసగా జరుగుతున్న దొంగతనాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. తూములూరు గ్రామానికి చెందిన మాటూరి మధుసూధనరావు కుటుంబ సభ్యులు వేరే ఊరికి వెళ్లి ఈనెల 2న తిరిగి వచ్చారు. ఇంటి తలుపులు పగులగొట్టి బీరువాలోని బంగారు ఆభరణాలు దొంగతనం చేయబడినట్లు గుర్తించారు. ఈ మేరకు కొల్లిపర పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు నమోదు అయింది. తెనాలి డీఎస్పీ జనార్ధన్, తెనాలి రూరల్ సీఐ ఉమేష్ ఆధ్వర్యంలో కొల్లిపర ఎస్సై కోటేశ్వరరావు మరియు సిబ్బంది దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరా దృశ్యాలు మరియు ఇతర సాంకేతిక ఆధారాల ఆధారంగా కొల్లిపర గ్రామానికి చెందిన కటారి వెంకటేశ్వర్లు ఈ చోరీకి పాల్పడినట్టు గుర్తించారు. గతంలో కూడా కొల్లిపర మండలంలోని వివిధ గ్రామాల్లో 13 దొంగతనాలు చేసినట్లు ఇతను అంగీకరించాడు. అతను దొంగిలించిన సొత్తులో కొంత భాగం తన భార్య కటారి తేజనాగమణి కు ఇచ్చి, ఆమె దానిని దాచిపెట్టినట్లు బయటపడింది. ఇద్దరినీ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి 173.19 గ్రాముల బంగారం, 226.36 గ్రాముల వెండి, రూ. 2,15,000 నగదు మరియు ఒక టెలివిజన్ స్వాధీనం చేసుకున్నారు. వీరు పగలు రెక్కీ, రాత్రిళ్లు దోపిడీ చేసే పద్ధతిని అనుసరించేవారు. దొంగతనాల ద్వారా సంపాదించిన సొమ్మును జల్సాలకు మరియు వ్యక్తిగత అవసరాలకు వినియోగించేవారని విచారణలో తేలింది. నిందితుడు తన పల్సర్ మోటార్‌సైకిల్‌పై తిరుగుతూ తాళాలు వేసి ఉన్న ఇళ్లను గుర్తించి, ఇనుపరాడ్డుతో తలుపులు పగులగొట్టి ఆభరణాలు, నగదు లాంటి విలువైన వస్తువులను దొంగిలించేవాడు. నేరం చేసిన తర్వాత కూడా అదే ఊరిలో సాధారణంగా తిరుగుతూ ఎవరికి అనుమానం రాకుండా వ్యవహరించేవాడని ఎస్పీ తెలిపారు. కేసు దర్యాప్తులో దిశానిర్దేశం చేసిన తెనాలి SDPO B. జనార్ధన్ రావు, పర్యవేక్షణ చేసిన తెనాలి రూరల్ సీఐ. ఉమేష్, మరియు నిందితుడిని అరెస్ట్ చేయడంలో కీలక పాత్ర పోషించిన కొల్లిపర ఎస్సై. కోటేశ్వరరావు , హెడ్ కానిస్టేబుల్స్ రామకోటేశ్వరరావు, మురళీకృష్ణ, పోలీస్ కానిస్టేబుల్స్ కూర్మారావు, శివరామకృష్ణ లను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించి వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు.

# అమెరికా ఆధిపత్య ధోరణిని వ్యతిరేకించాలి

**– సీపీఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు**



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారతదేశ పై విధించే శుంకాలపై, ప్రధాని మోడీ అవలంబిస్తున్న లొంగుబాటు విధానంపై ప్రజలను చైతన్యవంతం చేయాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు అన్నారు. సిపిఎం మంగళగిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ట్రంప్ సుంకాలు భారత ఆర్థిక వ్యవస్థపై ప్రభావం అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సదస్సుకు సిపిఎం గుంటూరు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య అధ్యక్ష వహించారు. రామారావు మాట్లాడుతూ ట్రంప్ విధించిన శుంకాలవలన భారత దేశంలో రొయ్యలు, చేపలు, పత్తి, వస్త్ర వ్యాపారులపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. అందువలన ట్రంపు విధించే శుంకాలను వ్యతిరేకించాలని అన్నారు. దీనివలన ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా నష్టం జరుగుతుందని అన్నారు. అమెరికా ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోవడం వలన ట్రంపు బెదిరింపు ధోరణలకు పాల్పడుతున్నారని అన్నారు. అమెరికాకు వ్యతిరేకంగా బహుళ ధ్రువ ప్రపంచ దిశగా విదేశీ విధానం ఉండాలని అన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో మంత్రి నారా లోకేష్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని అన్నారు. 22,000 మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వాల్సి ఉండగా కేవలం 3000 మందికి మాత్రమే ఇచ్చారని అన్నారు. మిగిలిన వారందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. వీటిపై ఈనెల 17వ తేదీన మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద జరిగే ధర్నాకు పేద ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ వ్యవస్థలోని అన్నింట్లోనూ ఆర్ఎస్ఎస్ భావజాలం ఉన్నవారు ఉన్నారని అన్నారు. ఇలాంటి తరుణంలో భారత రాజ్యాంగానికి, న్యాయవ్యవస్థకు న్యాయవస్థకు తూట్లు పొడిచేందుకు బిజెపి చూస్తుందని అన్నారు. ఎస్ ఐ ఆర్ పేరుతో బిజెపి వ్యతిరేక ఓట్లను తొలగించే ప్రక్రియను ప్రారంభించింది అని అన్నారు. ముందుగా బీహార్లో 68 లక్షల ఓట్లను తొలగించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా భారతదేశం వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల ఓట్లను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టాలని మోడీ ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశ ప్రజలందరూ ఉద్యమించాలని అన్నారు. సిపిఎం మంగళగిరి పట్టణ కార్యదర్శి వివి జవహర్లాల్ మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాలు కోసం ఈనెల 13, 14,15 తేదీలలో మంగళగిరి కార్పొరేషన్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు జరుగుతున్నాయని తెలిపారు. మూడు రోజులు పాటు జరిగే కార్యక్రమంలో పేద ప్రజలు పెద్ద సంఖ్యల హాజరై జయప్రదం చేయాలని కోరారు. మంగళగిరి పట్టణంలో తాగునీరు సక్రమంగా అందడం లేదని అన్నారు. సదస్సులో సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, పి బాలకృష్ణ, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాలాజీ, పట్టణ కమిటీ సభ్యులు ఎం నాగేశ్వరరావు, ఎస్ గణేష్, కే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ పాత్రికేయులు జి.శ్రీనివాసరావుకు ఘన సన్మానం



**మాచర్ల మేజర్ న్యూస్ :**

మాచర్ల నియోజకవర్గ జర్నలిస్టుల ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఐజెయూ (ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్) సభ్యుడు గాడిపర్తి శ్రీనివాసరావును ఘనంగా సన్మానించారు. ఐ జె యు సభ్యులుగా రెండవసారి ఎన్నికైనందుకు మాచర్ల నియోజకవర్గం పాత్రికేయులు ఆయనకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు. మాచర్ల నియోజకవర్గంలో జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలన్న అభిప్రాయం వ్యక్తమైంది. జర్నలిస్టుల సంక్షేమార్థం కృషి చేసి, అవసరమైన సమయంలో సహాయం అందించే దిశగా చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో మాచర్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొత్త మాసు శ్రీరామ మూర్తి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# జీఎస్టీ పై అవగాహన కార్యక్రమం



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** గుంటూరు రూరల్ మండలం లాలుపురం గ్రామ పంచాయతీ పరిధిలో గురువారం జీఎస్టీ పై మండల పరిషత్ అధికారులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. హెల్త్ సెంటర్ మరియు కోల్డ్ స్టోరేజ్ లలో ఎంపీడీవో బండి శ్రీనివాసరావు కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించటం వల్ల ప్రజలకు కలిగే మేలును వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కె. శ్రీనివాసరావు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు జరిగితే వెంటనే స్పందించాలి







**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** ప్రమాదాలు జరిగితే వెంటనే స్పందించాలని గుంటూరు రైల్వే డిఆర్ఎం సుధీష్ణ సేన్ కోరారు. గురు వారం పెదకూరపాడు రైల్వే స్టేషన్ లో ప్రమాదాలు జరిగితే తీసుకోవలసిన జాగ్రత్తలు, రక్షించవలసిన విధానాలు తదితర అంశా లపై ప్రాక్టికల్గా చేసి సిబ్బందికి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్యూటీలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఆపరేషన్ మేనేజర్ శ్రీధర్, చీఫ్ సేఫ్టీ ఆఫీసర్, సీనియర్ కమర్షియల్ మేనేజర్, డివిజనల్ పర్సనల్ ఆఫీసర్, ఆర్పిఎఫ్, ఎన్డీఎస్, ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలోని రైతులు ఈ పంట నమోదు చేసుకోవాలి ఏవో కే దేవదాస్



**నకరికల్లు మేజర్ న్యూస్ :** మండల వ్యవసాయ అధికారి కే దేవదాస్ మాట్లాడుతూ నకరికల్లు మండలంలో 8759 హెక్టార్ల విస్తీర్ణంలో వివిధ పంటలు అనగా వరి, పత్తి, మొక్కజొన్న, కంది, మినుము, మిరప, పసుపు మరియు వివిధ కూరగాయలు పండ్ల తోట పంటల సాగు చేయడం జరిగినది. 6287 హెక్టార్ల విస్తీర్ణం లో పంట నమోదు పూర్తి చేయడం జరిగినది. కావున మండలంలోని వివిధ గ్రామాలలోని రైతు సోదరులందరూ తప్పనిసరిగా ఈ– పంట నమోదు చేసుకోవాలని, మరియు ఈ పంట వ్యవసాయ శాఖ చేపడుతున్న అన్ని సంక్షేమ కార్యక్రమాలకు మూలాధారమని రైతులకు తెలియపరిచారు, కావున రైతులందరూ త్వరతి గతిన ఈ పంట నమోదు మీ గ్రామంలోని వ్యవసాయ సహాయకుని కలిసి నమోదు చేయించుకోవలసినదిగా తెలిపినారు. అలాగే ఈ– పంట నమోదు చేసుకొనుటకు ఆఖరి తేదీ. 25 అక్టోబర్ 2025. సూపర్ చెక్ వెరిఫికేషన్ లో భాగంగా నరసింగపాడు మరియు నకరికల్లు గ్రామాలలో వరి పంట నమోదు చేసిన వివరాలను జియో ఫెన్సింగ్ ద్వారా పొలం దగ్గర తనిఖీ చేయుట జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ముస్తాక్, వై ప్రభాకర్ మరియు ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నకరికల్లు మండలంలో రెండు కోట్ల రూపాయలతో ఆర్డీఎస్ ఎస్ పనులు



**నకరికల్లు మేజర్ న్యూస్ :** గురువారం నకరికల్లు మండలం కండ్లగుంట, చాగల్లు, చీమల మర్రి గ్రామాలకు సుమారు 2 కోట్ల వ్యయంతో ఆర్ డి ఎస్ ఎస్ సంభందించిన పను లుఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సి హెచ్ రాంబొట్లు ప్రారంభించారు ఈ ఆర్ డి ఎస్ ఎస్ స్కీము అనగా ఆ యొక్క గ్రామాలలో 3 ఫేస్ సప్లై 24 గంటలు ఉండొచ్చని మరియు ఆ గ్రామాలకీ సంభందించి కొత్త ట్రాన్స్ఫరాలు, కొత్త స్తంబాలు మరియు కొత్త తీగ వేయ బడును. దానివలన ఆ యొక్క గ్రామాలలో కరెంటు సమస్య పూర్తిగా పరిస్కారం అవుతుంది. తెలిపారు. ఈ కార్యకమానికి డి ఈ ఈ బి వెంకటేశ్వర్ రెడ్డి. ఏ ఈ జి జి. సుచరిత రావేళ్ల సత్యనారాయణ రావేళ్ల లింగయ్య పేమ్మశాని లక్ష్మి నారాయణ , మరియు పామిడి రామయ్య కోడెల అబ్బయ్య , రావేళ్ల సాయినవీన్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా అట్లతద్ది వేడుకలు




**మంగళగిరి, మేజర్ న్యూస్ :** అట్లతద్ది పర్వదినాన్ని పురస్కరించుకొని నగరంలోని డాక్టర్ ఆంజనేయ కాలనీ బోరింగ్ పంపు సెంటర్ వద్ద "శ్రీ సీతారామ భక్త సమాజం" నిర్వాహ కులు గుత్తికొండ ధనుంజయ రావు, వంగర లక్ష్మయ్య, గద్దె శ్రీమన్నారాయణ, తిరువేదుల అరుణ బాబు,తాటి సాంబశివరావు, జంజనం వీరులు,తాటి సుబ్బారావు తదితరుల ఆధ్వర్యంలో ఉయ్యాల ఏర్పాటు చేయడంతో మహిళలు పెద్దసంఖ్యలో విచ్చేసి ఉయ్యాల ఊగి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు..మంగళగిరిలో గతంలో ప్రతి వీధిలో అట్లతద్ది రోజు ఉయ్యాళ్లతో కళకళ లాడుతూ వీధులన్నీ మహిళలతో నిండి పోయేవి.నేడు ఒక్క ఆంజనేయ కాలనిలో మాత్రమే ఒకే ఒక్క ఉయ్యాల కావడంతో చాలా సుదూర ప్రాంతాల నుండి మహిళలు వచ్చి ఉయ్యాల లూగుతుండడంతో ఉయ్యాల ఏర్పాటు చేసిన శ్రీ సీతారామభక్త సమాజం నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు.

## నూతన వధువును ఆశీర్వదించిన డాక్టర్ గోపిరెడ్డి



**నరసరావుపేట మేజర్ న్యూస్:** గురువారం నరసరావు పేటలో ఊర భాస్కరరావు ధర్మపత్ని లక్ష్మీ సుజాత నివాసములో చలువాది చరిత వివాహ వేడుకల్లో పాల్గొని కాబోయే నూతన వధువును ఆశీర్వదించిన పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నరసరావు పేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,మిట్టపల్లి రమేష్ ,కంజుల రామకోటి రెడ్డి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ నిడమనూరి సురేంద్ర పల్నాడు జిల్లా వైఎస్ఆర్సిపి ట్రెజరర్ అన్న చంద్రమోహన్ ,కొత్తూరి కిషోర్ ,అత్తలూరి శ్రీకృష్ణ మిట్టపల్లి శేఖర్ ,సాయి ప్రముఖ ఆర్యవైశ్య పెద్దలు,వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## వీడియో సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా



**గుంటూరు మేజర్ న్యూస్ :** సీజనల్ వ్యాధులు,మందుల పంపిణీ, ఆసుపత్రిల్లో పరిశుభ్రత, ఆసుపత్రిల్లో రోగ నిర్ధారణ సేవల పై వీడియోకాన్ ఫ్రెండ్స్ నిర్వహించారు, ప్రధాన మంత్రి ఆదర్శ్ గ్రామ రోజున ప్రగతి, ఎస్సిఎస్టి అత్యాచార బాధితులకు పరిహారం చెల్లింపు, ఎస్సి కార్పొరేషన్ ద్వారా తీసుకున్న వాహనాలు, పెన్షన్ల రీ అసెస్మెంట్, డాక్యుమెంట్ల అప్లోడ్, పాజిటివ్ పబ్లిక్ పెర్సెప్షన్ తదితర అంశాలపై గురువారం ఎపి సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహిస్తున్నారు. సమావేశంలో కలెక్టర్ పాల్గొని సంబంధిత వాటిపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## నేటి నుండి కెఎల్‌యులో జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించే లక్ష్యంతో కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ప్రతి ఏటా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాతీయ స్థాయి సాంకేతిక ఉత్సవం సమ్యక్ 2025 వేడుకలను వడ్డేశ్వరం లోని గ్రీన్ ఫీల్డ్ క్యాంపస్ లో ఈ నెల 10, 11 తేదీల్లో రెండు రోజుల పాటు జరుగుతాయని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి. పార్థసారథి వర్మ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవి నాయుడు, విశిష్ట అతిథులుగా ఫెనామ్ ఇంక్ హెచ్. ఆర్, టిఎ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ పిండి, వ్యవస్థాపకులు, చలనచిత్ర నిర్మాత కోనేరు నిఖిల కార్తికేయన్ లు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సాంకేతిక సదస్సుకు దేశవ్యాప్తంగా 23 రాష్ట్రాల నుండి ఆయా కళాశాలలు, యూనివర్సిటీ లకు చెందిన సుమారు 25 వేలకు పైగా విద్యార్థులు ఈ హాజరై ఆవిష్కరణలు, పరిశోధనలు, పరిశ్రమల–విద్యా సహకార పండుగను జరుపుకోనున్నట్లు తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సాంకేతిక సదస్సులో పలు సాంస్కృతిక కార్యక్రమాలు, సదస్సులతో పాటు విద్యార్థుల ప్రదర్శనలతో సాంకేతిక పండుగలా జరుగుతుందన్నారు. విద్యార్థుల నాయకత్వాన్ని కనబరిచేలా విద్యార్థులే కమిటీలుగా ఏర్పడి సమ్యక్ అనే సాంకేతిక సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సమ్యక్ 2025 చైర్మన్ డాక్టర్ ఎ. శ్రీనాథ్ మాట్లాడుతూ ప్రదర్శనలో 450 పైగా విద్యార్థులు ప్రాజెక్టులుఅత్యాధునిక ఆవిష్కరణలను, పరిశోధనలను ప్రదర్శించే వాస్తవ–ప్రపంచ నమూనాలను ప్రదర్శించనున్నారని తెలిపారు. ఇంజనీరింగ్, నిర్వహణ , అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో విద్యార్థులు 3 వేలకు పైగా పరిశోధన పత్రాలు, పోస్టర్లను ప్రదర్శించనున్నారు. హ్యాకథాన్‌లు, కేస్ సవాళ్లు, నిపుణుల చర్చలు, హ్యాండ్స్–ఆన్ మేకర్ సెషన్‌లతో కూడిన 256 సాంకేతిక వర్క్‌షాప్‌లతో పాటు వివిద రకాల కార్యక్రమాలను నిర్వహిస్తారని తెలిపారు. ఇప్పటికీ అత్యంత వైభవంగా జరుగుతున్న సమ్యక్ కెఎల్ విద్యార్థుల ప్రజ్ఞ, పాటవాలకు నిదర్శనమన్నారు. విద్యార్థుల సాంకేతిక సామర్థ్యాలను బలోపేతం చేసే అనేక ఈవెంట్‌ల ద్వారా ప్రత్యేకమైన అనుభవాన్ని అందించే విషయంలో సమ్యక్ అత్యంత ప్రభావం చూపుతుందన్నారు. సమ్యక్ నిర్వహిస్తున్న కెఎల్ యు విద్యార్థుల కమిటీ సభ్యులు వినయ్ మాట్లాడుతూ ప్రాంతాలు, విశ్వవిద్యాలయాలు, కళాశాలలు అనే తారతమ్యం లేకుండా దేశ వ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ విద్యార్థులందరూ ఒకే వేదిక మీద జరుపుకునే సాంకేతిక పండుగ సమ్యక్ అని వివరించారు. అనంతరం సాంకేతిక, నిర్వాహక, ఆవిష్కరణ విభాగాలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తారు. తరువాత సాంస్కృతిక ప్రదర్శన ఉంటుంది. సమ్యక్ 2025 సాంకేతికత, నిర్వహణ, వ్యవస్థాపకత మరియు సంస్కృతిని అనుభవపూర్వక అభ్యాసం కోసం ఒకే వేదికగా మిళితం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ డి డీన్ డాక్టర్ బిటిపి మాధవ్ , సమ్యక్ 2025 కన్వీనర్లు ప్రిన్సిపల్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ డాక్టర్ వి రాజేష్, ఎంహెచ్ఎస్ డీన్ డాక్టర్ ఎం కిషోర్ బాబు, ఎఫ్ ఇడి ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 25 మందితో సిబిఐసి పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర నూతన కార్యవర్గం




**గుంటూరు, విద్య మేజర్ న్యూస్:** ఆల్ ఇండియా పెన్షనర్స్ అసోసియేషన్ అఫ్ ఇండైరెక్ట్ ట్యాక్స్ అండ్ కస్టమ్స్ ( సిబిఐసి ), ఆంధ్రప్రదేశ్ యూనిట్ 25 మందితో రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఏర్పాటుచేసుకున్నారు. గురువారం గుంటూరు రింగ్ రోడ్ లోని కస్టమ్స్, జిఎస్టీ అప్పీల్స్ కార్యాలయంలో పెన్షనర్ల సంఘం రాష్ట్రస్థాయి ఎన్నిక మరియు సర్వసభ్య సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్ష పదవి కి గుంటూరుకు చెందిన టి. వివేకానంద ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోగా, ప్రధాన కార్యదర్శి గా విజయవాడకు చెందిన గద్దె తిలక్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎం. దేవరాజన్ (తిరుపతి), బి. రాజేశ్వం రావు (గుంటూరు), ఎ. సత్యనారాయణ (రాజమండ్రి), పర్వతనేని ప్రసాద్ (విజయవాడ) ఎన్నికయ్యారు. సంయుక్త కార్యదర్శి పదవికి పి. వి. సత్యనారాయణ (గుంటూరు), పి. భీమ్ ప్రసాద్ (ఏలూరు), కె. వి. అప్పలాచార్యులు (కాకినాడ), పివిఎ నరసింహం (వైజాగ్) ఎన్నికయ్యారు. కోశాధికారి గా పి. కోటేశ్వరరావు (గుంటూరు), సిజిహెచ్ఎస్ ఎ. పి కో–ఆర్డినేటర్ గా గుమ్మడి సీతారామయ్య చౌదరి (గుంటూరు), విజయవాడ కో–ఆర్డినేటర్ గా పి. భాగ్యరావు (విజయవాడ), మహిళా రిప్రెజెంటేటివ్ గా కె. సాంబ్రాజ్యం (గుంటూరు) పదవులు దక్కించుకున్నారు. సర్కిల్ సెక్రటరీ లుగా గుంటూరుకు ఎన్. ఎస్. నగేష్ బాబు, విజయవాడకు పి. భాగ్యరావు, ఏలూరుకు ఎస్. కె. హుస్సేన్, కాకినాడకు టి. వెంకట్రావు, విశాఖపట్నంకు ఎం. వినోద్ కుమార్, నెల్లూరుకు ఇక్రముల్లా షా, తిరుపతికు ఇనయతుల్లా ఎన్నికయ్యారు. సంఘం గౌరవాధ్యక్షులుగా సెంట్రల్ ఎక్సైజ్ శాఖ విశ్రాంత చీఫ్ కమిషనర్ సి. పి. రావు, గౌరవ సలహాదారులుగా ఐ ఆర్ ఎస్ క్యాడర్ కు చెందిన విశ్రాంత అసిస్టెంట్ కమిషనర్లు బి. సీతారామయ్య, పి. వి. రమణ మూర్తి, నర్రా వెంకటేశ్వర్లును సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా జిఎస్టీ సూపరింటెండెంట్లు కె. పి. సాగర్, ఎం. గిరిబాబు వ్యహరించారు. నూతన కార్యవర్గం రెండేళ్ల పాటు పనిచేస్తుంది. సెంట్రల్ జిఎస్టీ కమిషనర్ సుజిత్ మల్లిక్, విశ్రాంత చీఫ్ కమిషనర్ బి. హరే రామ్, అఖిల భారత కస్టమ్స్, జిఎస్టీ ఉద్యోగ సంఘనాయకులు ఎం. నాగరాజు, కె. యుగంధర్, బి. నవీన్ రాజు, సూర్యదేవర రమేష్ బాబు, గాదె శ్రీనివాసరెడ్డి తదితరులు నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు.

## జూనియర్ కళాశాల విద్యార్థులకు జీఎస్టీ పై అవగాహన సదస్సు



**వినుకొండ మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రయోజనాల్ని దృష్టిలో పెట్టుకుని గతంలో ఉన్న జీఎస్టీ విధానాన్ని మార్పు చేసి సామాన్య ప్రజలకు ప్రయోజనకరంగా నూతన జీఎస్టీ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఈ జీఎస్టీ మార్పు వల్ల సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేద మరియు మధ్యతరగతి వర్గాల ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉండటమే కాక వారి అభ్యున్నతికి ఎంతో సహకరిస్తుందని అలాగే ఈరోజు నిత్యావసర సరుకుల పై జీరో శాతం మరియు కొన్ని నిత్య అవసరాలపై ఐదు శాతం జీఎస్టీని మాత్రమే విధించటం వల్ల సామాన్య ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుందనే విషయాన్ని విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు కళాశాల యాజమాన్యం జిఎస్టి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ టాక్స్ కన్సల్టెంట్ మంత్రిరాజు అండ్ కో సంస్థ మేనేజింగ్ కో డైరెక్టర్ శ్రీ మంత్రిరాజు కిషోర్ గారు, రిటైర్డ్ హెచ్ఎం మరియు ప్రముఖ ప్రజా సేవకులు శ్రీ భాగవతుల రవికుమార్ గారు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి యడవల్లి శ్రీవల్లి పావని డైరెక్టర్ డాక్టర్ యడవల్లి శ్రీనివాస్ శర్మ మరియు ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ సభను ఉద్దేశించి జీఎస్టీ విధానంపై శ్రీ మంత్రిరాజు కిషోర్ గారు ఈ విధానం తీసుకురావడం వల్ల ప్రభుత్వానికి ఆదాయం తగ్గినా కూడా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ విధానాన్ని తీసుకొని వచ్చారని దీనివల్ల మధ్యతరగతి మరియు పేద తరగతి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని విద్యార్థులు వినియోగించే పుస్తకాలు పెన్నులు మరియు ఇతర విద్యాసామాగ్రిపై జీరో శాతం జీఎస్టీని తీసుకురావడం చాలా ముదావహమని అలాగే ఆరోగ్యానికి ఉపయోగపడేటువంటి మందులపై కొన్నిటిపై పూర్తిగాను కొన్ని మందులపై ఐదు శాతం గాను జీఎస్టీ ని నిర్ణయించడం జరిగింది దీనివల్ల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ అవగాహన సదస్సులో చెప్పడం జరిగింది. అలాగే కళాశాల డైరెక్టర్ డాక్టర్ యడవల్లి శ్రీనివాస శర్మ మాట్లాడుతూ ఈ జీఎస్టీ విధానం సామాన్య ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని అందుకుగాను ఈ జీఎస్టీ విధానాన్ని తీసుకువచ్చిన కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పాలకులకు కళాశాల యాజమాన్యం తరపున మరియు మధ్యతరగతి కుటుంబ విద్యార్థుల తల్లిదండ్రుల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు

# నియోజకవర్గ స్థాయిలో ఎగ్జిబిషన్‌లు ఏర్పాటు చేయాలి




**గుంటూరు, జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** నియోజకవర్గ స్థాయిలో ఎగ్జిబిషన్ లు ఏర్పాటు చేయాలని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ ఆదేశించారు. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ (ఎస్.జి.ఎస్.ఎస్) కార్యక్రమంపై సంబంధిత అధికారులతో గురువారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. 10, 11 తేదీల్లో ఏ.సి కళాశాలలో జీఎస్టీ తగ్గిపు ధరల పట్ల ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎగ్జిబిషన్ – సేల్ ద్వారా ప్రజల్లో అవగాహన, తగ్గిన ధరల ప్రయోజనాలు తెలియజేయాలన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణల వలన వివిధ రంగాల్లోని వస్తువులపై తగ్గిన పన్నుల శాతం పై ప్రజలకు అవగాహన కల్పించటానికి జిల్లాలో విస్తృత స్థాయిలో కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గం స్థాయిలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ పెద్ద ఎత్తున ఎగ్జిబిషన్ – సేల్ ఏర్పాటు చేయాలని సూచించారు. తద్వారా ప్రజలకు స్పష్టమైన అవగాహన కలుగుతుందని, ధరల తగ్గుదలను తెలుసుకోగలరని అన్నారు. ఎగ్జిబిషన్లో చిన్న పిల్లలు చదువు కొనుటకు పుస్తకాలు, నోట్ బుక్స్, గ్రాఫ్ లు, పెన్సిల్స్, రబ్బర్లు, పెన్స్., గృహ ఉపకరణాలు, టీవీలు, ఏసీలు, ఫ్రిజ్ లు., సెల్ ఫోన్స్, స్కూటర్స్, మోటార్ సైకిల్స్, కార్లు, ఇతర వాహనాలు తగ్గించిన రేట్లతో పాటు దీపావళి ఆఫర్లతో అతి తక్కువ ధరలకు విక్రయించడం వలన ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. ప్రజలు అందరూ వచ్చుటకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో ఎగ్జిబిషన్ లను బహిరంగ ప్రదేశాలు, కళ్యాణ మండపాలు వంటి వేడుకలలో ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. వ్యవసాయ రంగంలో ఆధునిక పనిముట్లపై ఉన్న 12, 18 శాతం జి.ఎస్.టి 5 శాతానికి తగ్గిందన్నారు. 18 సీసీ కంటే ఎక్కువ ఇంజిన్ సామర్థ్యం కలిగిన సెమి ట్రైలర్ (రోడ్డు ట్రాక్టర్లు మినహా) ట్రాక్టర్లుకు 12 శాతం నుండి ఐదు శాతానికి, ట్రాక్టర్ టైర్లు, ట్యూబులు, ట్రాక్టర్ భాగాలు – బ్రేకులు, గేర్ బాక్స్, క్లచ్, చక్రాలు, స్టీరింగ్, రేడియేటర్, సైలెన్సర్, హైడ్రాలిక్స్, ఫెండర్లు మొదలైన వాటిపై 18 నుండి 5 శాతానికి జిఎస్టి తగ్గిందన్నారు. హార్వెస్టర్లు/నూర్చే యంత్రాలు, భాగాలు., నేల తయారీ, సాగు యంత్రాలు, కోళ్ల పెంపకం, తేనెటీగల పెంపకం యంత్రాలు, స్ప్రింక్లర్లు, బిందు సేద్యం, చేతిపంపులు, కంపోస్టింగ్ యంత్రాలుపై 12 శాతం నుండి ఐదు శాతానికి తగ్గిందని వివరించారు. కొత్త జీఎస్టీ వల్ల రైతులకు హెక్టారు విస్తీర్ణంలో కూరగాయలు, మిరపకాయలు, మొక్కజొన్న పంటలకు రూ. 5 వేలు, అరటి, బొప్పాయి, మల్లె, పత్తి పంటలకు రూ 3,500, కోకో, జామ, అధిక సాంద్రత మామిడి పంటలకు రూ. 1700, నిమ్మ, చీని, జీడి మామిడి పంటకు రూ. 1800 రూపాయలు, మామిడి, కొబ్బరి, సపోటా పంటకు రూ. 1500, ఆయిల్ పామ్ కు రూ .1800, వేరుశనగ, పప్పు ధాన్యాలకు రూ. 1414 ప్రయోజనం కలుగుతుందన్నారు. పశు సంవర్ధక వస్తువులపై 5,0 శాతం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా పశుసంవర్ధక రంగంలో కొన్ని వస్తువులపై 12 నుండి ఐదు శాతానికి జీఎస్టీ తగ్గించడం జరిగిందని, కొన్ని వస్తువులపై ఉన్న ఐదు శాతం జీఎస్టీని పూర్తిగా రద్దు చేయడం జరిగిందని చెప్పారు. కొన్ని రకాల పాలు, పాల ఉత్పత్తులు, మాంస ఉత్పత్తులు, గడ్డి కత్తిరించే యంత్రాలు, జంతు కొవ్వులు – నూనెలు, బయోగ్యాస్ ప్లాంట్ తదితర అంశాలపై 12 నుండి ఐదు శాతానికి తగ్గించడం జరిగిందని తెలిపారు. కొన్ని రకాల పాలు, పాల ఉత్పాదకాలు, పశు ఔషధాలు, పశు వైద్య పరికరాలపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేయడం జరిగిందని అన్నారు.

## నకరికల్లు తెలుగు యువత నాయకుడునీ పరామర్శించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కోడెల శివరాం



**నకరికల్లు మేజర్ న్యూస్ :** నకరికల్లు మండలం నకరికల్లు గ్రామంలో తెలుగు యువత నాయకులు తుమాటి యలమంద ఈ మధ్యకాలంలో రోడ్డు ప్రమాదానికి గురైన సంగతి తెలుసుకొని గురువారం నకరికల్లు లో వారి గృహానికి వెళ్లి పరామర్శించిన కోడెల శివరాం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటామని వారిని ఏ కష్టం వచ్చినా ముందు ఉంటామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామ్ ఉన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డి కొండ రామదాసు శివయ్య యువ నాయకులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆటల దుస్తుల బహుకరణ

**వినుకొండ మేజర్ న్యూస్ :**



మనకున్న దాంట్లో కొంత సమాజం కోసం ఖర్చు చేస్తే ఆ తృప్తిని, ఆనందాన్ని వర్ణించడానికి భాష చాలదని రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ సభ్యులు, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం కృషిచేస్తున్న విశ్రాంత ఉపాధ్యాయులు గాండ్ల నాగేంద్రుడు మాష్టారు అన్నారు . ఆయన సహకారంతో రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ వారు శావల్యాపురం మండలం పొట్లూరు జడ్పీ హై స్కూల్ విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సెస్ మరియు ఈపూరు మండలం కొచ్చర్ల ప్రాథమిక పాఠశాలకు అవసరమైన ఆఫీస్ బీరువాను బహుకరించారు. ఈ సందర్భంగా దాత నాగేంద్రుడు మాస్టార్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ జిల్లా ముఖ్యులు అలా శ్రీనివాసరావు, చిరుమామిళ్ల కోటేశ్వరరావు , ముత్తినేని గిరిబాబు , పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అన్నపూర్ణమ్మ, అబ్బూరి పూర్ణ చంద్రరావు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తమ పాఠశాలలకు రోటరీ సేవలు విస్తరించడం పట్ల ఉపాధ్యాయులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.



## ఎద్దు పోడవటంతో ప్రమాదవశాస్తు రైతు మృతి

**మాచవరం, మేజర్ న్యూస్ :**



మండలంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన కంపా వెంకటేశ్వర్లు (59) కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈనెల 3వ తేదీన మధ్యాహ్నాం కనిగిరి శ్రీను దేవాలయ ప్రాంగణంలో (తోటలో )ఎద్దులకు నీళ్లు త్రాపుతుండగా ప్రమాదవశాస్తూ ఎద్దు వెంకటేశ్వర్లు ను పోడవటంతో మృతునికి గాయాలయ్యాయి అని పోలీసులు తెలిపారు. అతన్ని చికిత్స నిమిత్తం పిడుగురాళ్లలోని ప్రవేట్ ఆసుపత్రి విజయసాయి కి తీసుకెళ్లి అనంతరం మెరుగైన వైద్యం కొరకు గుంటూరు జి జి హెచ్ కి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. గురువారం ఉదయం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వెంకటేశ్వర్లు మృతి చెందినట్లు అతని భార్య సీతారావమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తిరుపతిరావు తెలిపారు. మృతునికి 1కుమారుడు 1 కుమార్తె ఉన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గీతాల పోటీలు

**వినుకొండ మేజర్ న్యూస్ :**



స్థానిక ప్రాంతంలో ప్రముఖ సాంస్కృతిక సంస్థ కళాసాగరి 5 వ వార్షికోత్సవ గీతాల పోటీలు నిర్వహించనున్నారు. స్థానిక రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ వారి సౌజన్యం తో ఈ నెల 19 వ తేదీ ఆదివారము, ఉదయం నుండి సాయంత్రం వరకు నరసరావు పేట రోడ్డు లోని జాషువా కళా ప్రాంగణం నందు రాష్ట్రస్థాయి సినీ గీతాల పోటీ తో పాటు సాయంత్రం జరిగే సంగీత సభలో కళాసాగరి S P బాలు స్మారక పురస్కారం మరియు పాల్ హ్యారిస్ రోటరీ సేవా పురస్కారాలు ప్రదానం చేయడం జరుగుతుంది. ఈ సభలో వినుకొండ ప్రాంత రాజకీయ ప్రముఖులు మరియు రోటరీ కి చెందిన జిల్లా ప్రముఖులు పాల్గొంటారు . పాటల పోటీ విజేతలకు ?.5000/ (ప్రథమ), ?.3000/(ద్వితీయ) ?.2000/(తృతీయ) బహుమతుల తో పాటు మరో 5 గురికి ప్రోత్సాహక బహుమతులు ( ?.1000/చొప్పున ), ఇంకో 5 గురికి స్పెషల్ జ్యూరీ బహుమతులు ( ?.500/బి చొప్పున ), ఉంటాయి. విజేతలకు అదే రోజు సాయంత్రం జరిగే సభా కార్యక్రమం లో నగదు బహుమతులతో పాటు మొమెంటోలు శాలువాలు తో సత్కారం ఉంటుంది. ఎంట్రీ ఫీజు ?.200/బి ఆసక్తి కలవారు వివరముల కొరకు 9581 853636 ను సంప్రదించ గలరు .

## మేలు జాతి ఆవు,గేదె దూడలకు బహుమతులు



**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** మేలు జాతి ఆవు, గేదె దూడల ప్రదర్శన ప్రత్తిపాడు మండల కేంద్రం లోని నడింపాలెం గ్రామం లో గురువారం ప్రత్తిపాడు పశు వర్ధక శాఖ డాక్టర్ సుగన్యారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ కె.వీ.వీ.సత్యనారాయణ మాట్లాడుతూ రైతులు దూడలలో సరైన ఎదుగుదలకు కావలసిన జాగ్రత్తలు మరియు యాజమాన్య పద్ధతులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు.లింగ నిర్ధారిత వీర్యం వలన కలిగే లాభాల గురించి వివరించారు. అనంతరం మేలు జాతి ఆవు,గేదె దూడలలో పోషణ కలిగిన వాటికి బహుమతులు అందజేశారు. అలాగే రెండు వేలు ఖరీదు చేసే మందులను కూడా ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమం లో గుంటూరు డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ డా.టి.శంకరరావు, చల్లావారి పాలెం డా వై.ఈశ్వర రెడ్డి,వంగిపురం డా.సి. హెచ్.హరీష్ ఖన్నా,గొట్టిపాడు పశువైద్యులు డా. కే.వీ. యస్.నంద కిశోర్ రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

**తెనాలి, మేజర్ న్యూస్ :**



ఓట్ చోర్ గద్దె చోర్ అనుకూలంగా కాంగ్రెస్ పార్టీ సంతకాల సేకరణ కార్యక్రమం గురువారం నిర్వహించింది. స్థానిక మున్సిపల్ మార్కెట్ ఎదుట ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ పార్టీ తెనాలి నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ చందు సాంబశివుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఓట్ల చోరీకి పాల్పడుతున్నదని ఆరోపించారు. ఓట్ల చోరీతో అధికారంలోకి వచ్చిన ప్రధాని మోడీ గద్దె దిగాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ద

## డ్రెయిన్ల నిర్మాణానికి పటిష్ట ప్రణాళిక

**– పక్కా రోడ్ మ్యాప్ ఉండాలి**
**– అధికారులు సమన్వయంతో పనిచేయాలి**
**– టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్షించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య :**

డ్రెయిన్ల నిర్మాణంలో పటిష్ట ప్రణాళిక అవసరమని, దీనికి సంబంధించి అధికారులు సమన్వయంతో పని చేయాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ లెజిస్లేటివ్, వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. గురువారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షసమావేశం నిర్వహించారు. గుంటూరు నగరంలోని నాజ్ సెంటర్ నుంచి బస్టాండ్ వరకు డ్రెయిన్ల నిర్మాణానికి అవసరమైన ప్రణాళికల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. డ్రెయిన్ల నిర్మాణంలో ఎదురయ్యే ఇబ్బందులు, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల గురించి ఆరా తీశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రోడ్ మ్యాప్ తయారు చేయాలని సూచించారు. డ్రెయిన్ల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. గుంటూరు నగరంలో వందల కోట్ల రూపాయలతో సీసీ డ్రెయిన్లు, రోడ్ల నిర్మాణాలు చేపట్టామని తెలిపారు. గత ప్రభుత్వంలో గుంతలమయంగా ఉన్న రోడ్ల సమస్యలను అధిగమిస్తూ సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అన్ని విభాగాల అధికారులు నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు.



## నరసరావుపేటలో నూతన హాస్పిటల్ ప్రారంభోత్సవం





**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలోని సత్తనపల్లి రోడ్లు లో నెల్లూరి న్యూరో & స్కిన్ హాస్పిటల్ నూతన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని వారికి అభినందన తెలిపిన పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరసరావుపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.


## పి హెచ్ సి వైద్యుల డిమాండ్లను ప్రభుత్వం తీర్చాలి : డాక్టర్ ప్రసాదరావు

**మాచవరం, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా పీహెచ్సీ వైద్యులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం విజయవాడలో దీక్షలు కొనసాగిస్తున్న విషయం పాఠకులకు తెలిసిందే మాచవరం ప్రాథమిక వైపు డాక్టర్ ప్రసాదరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య సేవల్లో నిరంతరం కష్టపడుతున్న వైద్యులకు సరైన గుర్తింపు, భత్యాలు, ప్రమోషన్లు, ఇన్‌సర్వీస్ పీజీ కోటా వంటి అంశాల్లో అన్యాయం జరుగుతున్నదని వైద్యులు బాధపడుతున్నారు. ఆందోళన చేస్తున్న మా సహచర వైద్యుల న్యాయమైన డిమాండ్లకు మద్దతు తెలుపుతున్నాము అని అన్నారు. ఇన్‌సర్వీస్ పీజీ కోటా పునరుద్ధరించాలి. సమయపాలిత ప్రమోషన్లు ఇవ్వాలి. గిరిజన మరియు పల్లెటూరి ప్రాంతాల్లో పనిచేస్తున్న వైద్యులకు ప్రత్యేక భత్యాలు మంజూరు చేయాలి. చంద్రన్న సంచార చికిత్సా కార్యక్రమంలో పనిచేసే వైద్యులకు తగిన గుర్తింపు, భత్యం ఇవ్వాలి. సర్వీస్ సమస్యలు, సీనారిటీ ఇష్యూలు త్వరితగతిన పరిష్కరించాలి. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయడానికి పీహెచ్సీ వైద్యుల మనోభావాలను గౌరవించి, వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే అమలు చేయమని ప్రభుత్వాన్ని కోరారు.



# సీజనల్ వ్యాధులపై చర్యలు వేగవంతం చేయాలి

**– జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా , డీఎంహెచ్ఓ డాక్టర్ బి. రవి**






**నరసరావుపేట మేజర్ న్యూస్ :** సీజనల్ వ్యాధుల నియంత్రణ, మందుల పంపిణీ, ఆసుపత్రుల పరిశుభ్రత, రోగ నిర్ధారణ సేవల బలోపేతం వంటి అంశాలపై గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఎపి సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు సమావేశంలో ప్రధానంగా సీజనల్ వ్యాధుల ప్రబలిన ప్రాంతాల్లో సమయానుకూల చర్యలు తీసుకోవడం, మందుల సరఫరా వ్యవస్థను పటిష్టం చేయడం, ఆసుపత్రుల్లో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే, ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన కింద జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని సమీక్షించారు ఎస్సి/ఎస్టి అత్యాచార బాధితులకు పరిహారం చెల్లింపులు, ఎస్సి కార్పొరేషన్ ద్వారా లబ్ధిదారులకు వాహనాల పంపిణీ, పెన్షన్ల రీ అసెస్మెంట్, మరియు అవసరమైన పత్రాల అప్లోడ్ ప్రక్రియపై కూడా కలెక్టర్లను ఆదేశించారు. ప్రజలలో ప్రభుత్వంపై పాజిటివ్ పబ్లిక్ పెర్సెప్షన్ ఏర్పడే విధంగా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని ఆయన సూచించారు ఈ వీడియో సమావేశంలో పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, డీఎంహెచ్ఓ డాక్టర్ బి. రవి తదితర అధికారులు పాల్గొన్నారు.

## పీక్ స్టేజ్‌కి చేరిన జగన్ పిచ్చి

**– మెడికల్ కళాశాల అంచనా రూ. 500 కోట్లు... జగన్ హయాంలో ఖర్చు చేసింది రూ. 11 కోట్లే**
**– ఏపీ టీ ఎస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ విమర్శ**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** వైసీపీ నాయకుడు జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన నర్సీపట్నం టూర్ నవ్వుల పాలైందని, ఉత్తరాంధ్రను సర్వనాశనం చేసింది చాలక... తగుదునమ్మా అంటూ ఛలో నర్సీపట్నం అంటూ వెళ్లిన జగన్మోహన్‌రెడ్డికి మరోసారి భంగపాటు ఎదురైందని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. నర్సీపట్నం టూర్ కాస్తా ఫ్రస్ట్రేషన్ టూర్ గా మారిపోయిందన్నారు. తాను అడుగు బయట పెడితే చాలు.. తండోపతండాలుగా జనం తరలి వస్తారనే భ్రమలో ఉన్న జగన్‌రెడ్డికి ఉత్తరాంధ్ర ప్రజల్ని నుంచే కాదు... ఆ పార్టీ కేడర్ నుంచి అంతగా సహకారం లభించినట్టు కన్పించ లేదని, నర్సీపట్నం పర్యటన పూర్తిగా వెలవెలపోవడమే కాకుండా ప్రజా సంఘాల నుంచి నిరసన హోరెత్తడంతో జగన్‌లోని పిచ్చి పీక్ స్టేజ్‌కి చేరిందని ఎద్దేవా చేశారు. ... 'జనాన్ని తరలించాల్సిందిగా ఉత్తరాంధ్ర నేతలకు జగన్మోహన్‌రెడ్డి టార్గెట్లు పెట్టినా... సక్సెస్ కాలేదు. టూర్ సక్సెస్ చేయకుంటే.. స్థానిక సంస్థల ఎన్నికల్లో టిక్కెట్లు ఇచ్చేదే లేదని... విశాఖ కార్పొరేటర్లకు టార్గెట్లు పెట్టినా.. నువ్వు వద్దు... నీ టిక్కెట్ వద్దంటూ ఆ పార్టీ లీడర్లు కూడా పెద్దగా స్పందించలేదు. ఛలో నర్సీపట్నం అంటూ వచ్చిన జగన్‌కి, వైసీపీకి నెవ్వర్ ఎగైన్ అంటూ ఫ్లెక్సీలు స్వాగతం పలకడం మరో విశేషం. నా ఎస్సీలు అంటూ డ్రామాలాడిన జగన్మోహన్‌రెడ్డికి నువ్వు మా వాడివేంటంటూ దళిత సంఘాలు కర్రు కాల్చి వాతలు పెట్టాయి. దళిత డాక్టర్ సుధాకర్‌ను చంపేసి... మెడికల్ కాలేజీ నిర్మాణం ఆగిపోయిందంటూ మాట్లాడే అర్హత నీకుందా అంటూ జగన్మోహన్‌రెడ్డిని దళిత సంఘాలు కడిగిపారేశాయి. ఇక అన్నింటికంటే ట్విస్ట్ ఏంటంటే... జగన్మోహన్‌రెడ్డి పెట్టిన ప్రెస్‌మీట్... తాను నిర్మాణం చేపట్టలేకపోయిన మెడికల్ కళాశాల ముందు నుంచుని... ఈ ఆస్పత్రి ఎందుకు పూర్తి చేయడం లేదు..? అని జగన్ అడిగిన తీరు హాస్యాస్పదంగా ఉంది. అందునా... నర్సీపట్నం మెడికల్ కళాశాల నిర్మాణం అంచనా రూ. 500 కోట్లు అయితే... జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్లలో పెట్టిన ఖర్చు అక్షరాలా రూ. 11 కోట్లే... తప్పుడు అంకెలు, తప్పుడు కథనాలతో కూటమి ప్రభుత్వంపై బురదజల్లే క్రమంలో ప్రెస్‌మీట్లో పెట్టిన గావు కేకలు.. అరుపులు చూస్తే జగన్‌లో భయంకరమైన ఫ్రస్ట్రేషన్ ఉందనే విషయాన్ని స్పష్టం చేస్తోంది. తన టూర్ ఫెయిల్ అయిందనే ఫ్రస్ట్రేషన్ ఆయన మాటల్లో క్లారిటీగా కన్పిస్తోంది. జగన్ అవినీతి దాహాన్ని కాంట్రాక్టర్ తీర్చలేకపోయారు. అందుకే నర్సీపట్నం సహా గత ప్రభుత్వం మొదలు పెట్టిన మెడికల్ కళాశాల నిర్మాణాలు సగంలో ఆగిపోయాయి. ఉత్తరాంధ్రకు వచ్చి జగన్ ఉత్తర కుమార ప్రగల్భాలు పలికారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిని ఓవైపు అడ్డుకుంటూ మరోవైపు జగన్ నంగనాచిలా నర్సీపట్నం పర్యటన చేపట్టి బొక్కా బోర్లా పడ్డారు. ఐదేళ్ల పాటు జగన్ పరిపాలన చూసిన జనం... జగన్ మాటలను విశ్వసించడం లేదు. ఇకనైనా ఇలాంటి టూర్లు మానుకోవాలి.' అని మోహనకృష్ణ సూచించారు.

## జి.ఎస్.టి తగ్గింపుతో ప్రజల ఆరోగ్యానికి ఊరట



**గుంటూరు, మేజర్ న్యూస్ :** జి.ఎస్.టి తగ్గింపుతో ప్రజల ఆరోగ్యానికి ఊరట లభించిందని జాయింట్ కలెక్టర్ ,జి.ఎస్.టి నోడల్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. "సూపర్ జి.ఎస్టి – సూపర్ సేవింగ్స్" కార్యక్రమంలో భాగంగా లలిత సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ – స్పెషల్ క్లీనిక్‌లో గురువారం అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. మందుల ధరలు తగ్గించడం, ఆరోగ్య సేవలు చవక కావడం, ప్రతి కుటుంబం భీమా సౌకర్యం పొందేలా చేయడం జీఎస్టీ 2.0 సంస్కరణలలో కలిగిన ప్రయోజనాలని చెప్పారు. ప్రాణరక్షక మందుల ధరలు తగ్గుతాయని, ఆరోగ్య జీవిత భీమా తీసుకోవడం సులభం అవుతుందన్నారు. ప్రజల్లో ఆరోగ్యం, ఫిట్నెస్ అవగాహన పెరుగుతుందన్నారు. పాత జీఎస్టీ సాధారణ మందులు, టెస్టింగ్ కిట్లు, ప్రాణరక్షక మందులుపై 12 శాతం, వైద్య ఆక్సిజన్ పై 18 శాతం ఉండగా కొత్త జీఎస్టీలో ప్రాణరక్షక మందులుపై సున్నా శాతం, మిగిలిన వాటిపై 5 శాతంకు తగ్గించడం జరిగిందని తెలిపారు. క్యాన్సర్, షుగర్, బీపీ, గుండె సమస్యలు, మూత్రపిండ వ్యాధులు వంటి దీర్ఘకాలిక రోగాల చికిత్సకు ఉపయోగించే మందులపై జీఎస్టీ 12% నుండి 5% కి తగ్గిందని., అరుదైన వ్యాధులు, అవయవ మార్పిడి వంటి చికిత్సల్లో ఉపయోగించే 36 ప్రాణరక్షక మందులపై జీఎస్టీ పూర్తిగా రద్దు చేయడం జరిగిందని వివరించారు. థర్మామీటర్లు, మెడికల్ కిట్లు వంటి వస్తువులపైనా పన్ను తగ్గిందన్నారు. బయోమెడికల్ వ్యర్థాల శుద్ధి సేవలు 12% స్థానంలో 5% పన్నుతో – ఆస్పత్రుల చికిత్సా ఖర్చు ఒక్కో రోగికి రూ. 30 నుండి 50 వరకు తగ్గుతుందన్నారు. జీవిత భీమా, ఆరోగ్య, కుటుంబ బీమాపై 18 శాతం నుండి సున్నా శాతంకు., వైద్య పరికరాలు, డయాగ్నస్టిక్ కిట్లు, బయోమెడికల్ వ్యర్థాల శుద్ధి, ఔషధ తయారీ (జాబ్ వర్క్), కంటి సంరక్షణ (చష్మాలు, లెన్సులు) 12 శాతం నుండి 5 శాతంకు తగ్గిందన్నారు. జిమ్, ఫిట్నెస్ సెంటర్లుపై 18 శాతం నుండి 5 శాతంకు, డ్రైఫ్రూట్స్, డయాబెటిక్ ఫుడ్స్ పై 12 శాతం నుండి 5 శాతంకు తగ్గిందన్నారు. పరీక్షలు లభ్యం వలన ఆస్పత్రులలో మొత్తం ఖర్చులో 30 నుండి 40 శాతం పరికరాలపైనే ఉంటుందని వీటిపై జీఎస్టీ 2.0లో పన్ను 18% నుండి 5%కి తగ్గడం వలన ఆక్సిజన్ సిలిండర్లు, కన్సెంట్రేటర్లు, సర్జికల్ గ్లవ్స్, బ్యాండేజీలు, థర్మామీటర్లు, గ్లూకోమీటర్లు, కోవిడ్, డెంగ్యూ, మలేరియా పరీక్షా కిట్లు తక్కువ ధరకు లభిస్తాయని వివరించారు. ఆస్పత్రులకు ప్రతి రూ. 1 కోటి విలువ పరికరాలపై రూ. 6 నుండి 8 లక్షలు ఆదా అవుతుందని, రక్త పరీక్షలు రూ. 2 వందలు స్థానంలో రూ. 150కీ లభిస్తాయని పేర్కొన్నారు. కంటి అద్దాలు, లెన్సులు, ఫ్రేమ్ లు, కంటి ఆపరేషన్ పరికరాలపై 12 శాతం నుండి 5 శాతంకు, కంటి పరీక్ష సేవలు 18 నుండి 5 శాతంకు, బ్రెయిల్ పుస్తకాలు, దృష్టి దోషితుల పరికరాలపై ఉన్న 5 శాతంను పూర్తిగా రద్దు చేసి సున్నా శాతం చేయడం జరిగిందని చెప్పారు.
ఔషధ, పరీక్షా రంగాల వ్యయాలు తగ్గుతాయని, దేశీయ ఉత్పత్తికి ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. ఆయుష్ విభాగంలో ఆయుర్వేద, హోమియో, యునాని మందులు, హెర్బల్ ఉత్పత్తులు 12 శాతం నుండి 5 శాతంకు., యోగా, సిద్ధ చికిత్సా కేంద్రాలు 18 నుండి సున్నా శాతంకు, పంచకర్మ చికిత్సలు 18 శాతం నుండి 5 శాతంకు తగ్గిందన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి కె. విజయ లక్ష్మి, డా. ఎన్.టి.ఆర్. వైద్యసేవ జిల్లా సమన్వయకర్త డా. సి. హెచ్. విజయ్ ప్రకాష్, లలిత హాస్పిటల్ మానేజింగ్ డైరెక్టర్ పి. వి. రాఘవ శర్మ, విజయ, ఇన్సూరెన్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.






జనం కోసమే
నేటి దినపత్రిక
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత
శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని
ముఖులిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా
మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని
ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం..

ఎన్.లక్ష్మీనారాయణ
రీజనల్ మేనేజర్
సెల్: 6301107116

పి.బాలు
బ్యూరో ఇంఛార్జ్
సెల్: 9440747307